సమగ్ర సమాచార పత్రిక

www.mudranews.in

# ముద్ర

హైదరాబాద్
శుక్రవారం, 18.09.2026

www.mudranews.in | @mudranews

సంపుటి:13 సంచిక: 318
పేజీలు: 08 వెల: రూ. 5


## 40ల్లో ఉద్యోగ గండం

### కార్పొరేట్ ఇండియాలో కొత్త ఆందోళన!




- 40-45 ఏళ్ల ఉద్యోగులకు పెరిగిన ముప్పు
- అధిక జీతాలు, మేనేజర్ల పోస్టులపై కంపెనీల వేటు
- ఏఐ, ఆటోమేషన్ వైపు మొగ్గుతో ఉద్యోగాల కోత
- ఒరాకిల్, అడిడాస్ లో ఉద్యోగుల తొలగింపు
- ఆఫ్ స్కిల్లింగ్ మాత్రమే మార్గం

02

## 100% టారిఫ్స్

### తగ్గేదేలే అన్న భారత్

- 100% టారిఫ్‌పై భారత్ అప్రమత్తం
- అమెరికా బిల్లుపై రియాక్షన్
- ఇంధన భద్రతపై భారత్ స్పష్టత
- రష్యా నుంచి చమురు కొనుగోళ్లు ఆపేది లేదంటూ కౌంటర్
- వాణిజ్య ప్రయోజనాలే భారత్ లక్ష్యం

02




మరో దశలోకి

## సెమీ కండక్టర్

### రెండు ప్లాంట్లను ప్రారంభించిన ప్రధాని మోడీ

- దేశీయ సెమీకండక్టర్ తయారీలో ముందడుగు
- సవాళ్ల మధ్య 7.8 శాతం త్రైమాసిక వృద్ధి సాధించాం
- సెమీకాన్ ఇండియా-2026లో 52 దేశాల ప్రతినిధులు హాజరు




02

## బీఆర్ఎస్

రేవంత్ భూ అస్త్రం

# ఉక్కిరిబిక్కిరి

- కేసీఆర్ ఫామ్ హౌస్ లెక్కలన్నీ బయటకు వస్తాయా?
- ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై విచారణకు సీఎం ఆదేశాలు..
- ఫామ్‌హౌస్ చుట్టూ భూముల లెక్కలపై సర్కార్ ఫోకస్
- ఈరోజు కేసీఆర్ ఫాంహౌస్ కు వెళ్లిన అధికారులు
- రైతులు అడుకోవడంతో ఉద్రిక్తత
- ప్రభుత్వ, అసైన్ భూములపై రేవెన్యూ అధికారుల ఆరా
- రేవంత్ వ్యాఖ్యలకు బీఆర్ఎస్ కౌంటర్



**ముద్ర, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాజకీయాల్లో భూముల వ్యవహారం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. శాసనసభ వేదికగా 22-ఏ నిషేధిత భూములు, ధరణి పోర్టల్ అంశంపై జరిగిన చర్చ తీవ్ర రాజకీయ దుమారం రేపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన భూముల వివరాలను సభలో ప్రస్తావించడంతో పాటు ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిధిలోని భూములపై సమగ్ర విచారణకు ఆదేశించారు.

**440 ఎకరాల ప్రస్తావన**

కేసీఆర్ కుటుంబం, బంధువులకు సంబంధించి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో దాదాపు 439–440 ఎకరాల భూములు ఉన్నాయని రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వివరాలు వెల్లడించారు. ఈ భూములు తొమ్మిది జిల్లాలు, 24 మండలాలు, 31 గ్రామాల్లో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబానికి చెందిన భూములపై వ్యవసాయ భూ పరిమితి చట్టం, భూముల వర్గీకరణ తదితర అంశాలను కూడా సీఎం సభలో ప్రస్తావించారు.

**700 ఎకరాలపై ఫోకస్**

ప్రస్తుతం ప్రధానంగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిధిలోని భూములపైనే దృష్టి కేంద్రీకృతమైంది. ఫామ్‌హౌస్‌కు సంబంధించిన సుమారు 700 ఎకరాల భూముల చట్టబద్ధతను పరిశీలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇందులో ప్రభుత్వ భూమి లేదా అసైన్డ్ భూములు ఉన్నాయా? భూముల బదలాయింపులు నిబంధనలకు అనుగుణంగానే జరిగాయా? అనే అంశాలపై అధికారులు విచారణ చేపట్టనున్నారు.

**30 రోజుల్లో రిపోర్ట్..**

ఎర్రవల్లి భూములపై విచారణ పూర్తి చేసి 30 రోజుల్లో నివేదిక సమర్పించాలని సిద్దిపేట జిల్లా అధికారులను సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భూమి లేదా అసైన్డ్ భూమి నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు విచారణలో తేలితే వాటిని తిరిగి స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు, ముఖ్యంగా దళితులకు కేటాయించే అంశాన్ని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఈరోజు అధికారులు కేసీఆర్ ఫాంహౌస్ సర్వే కోసం అక్కడికి వెళ్లగా ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆయన ఫామ్‌హౌస్‌కు కిలోమీటరు దూరంలో సర్వే చేయడానికి వచ్చిన రెవెన్యూ అధికారులను ఎస్సీ రైతులు అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర వాగ్వాదం, గందరగోళం చెలరేగింది. మిగతా 02లో

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా షెడ్యూల్ రిలీజ్
- పాత ఓటర్లు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందేనన్న ఈసీ
- నమూనా ఫారమ్-18 తప్పనిసరి

తెలంగాణలో ఎన్నికల

# సందడి

### తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కసరత్తు షురూ

**ముద్ర, హైదరాబాద్:** తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితా ప్రక్రియ షురూ అయ్యింది. తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ (పట్టభద్రుల) ఎమ్మెల్సీ స్థానాలకుగాను ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి విడుదల చేశారు. వచ్చే మార్చి 2027తో ప్రస్తుత పట్టభద్రుల ఎమ్మెల్సీల పదవీ కాలం ముగియనుండటంతో, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సరికొత్తగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయనుంది రాష్ట్ర ఈసీ.




కాగా హైదరాబాద్ – రంగారెడ్డి – మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సురభి వాణి దేవీ, వరంగల్- ఖమ్మం–నల్గొండ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మిగతా 02లో

కేసీఆర్ ఫాంహౌస్‌పై

# యాక్షన్ షురూ

### ఫామ్‌హౌస్ వద్ద టెన్షన్

- సర్వేకు రైతుల అడ్డంకులు
- అధికారులతో రైతుల వాగ్వాదం
- 388 ఎకరాలపై సర్వే షురూ
- సీఎం ఆదేశాలతో రంగంలోకి అధికారులు



**ముద్ర, మెదక్ :** బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆయన ఫామ్‌హౌస్‌కు కిలోమీటరు దూరంలో సర్వే చేయడానికి వచ్చిన రెవెన్యూ అధికారులను ఎస్సీ రైతులు అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర వాగ్వాదం, గందరగోళం చెలరేగింది.

**సర్వేను అడ్డుకున్న రైతులు.. అధికారులకు వార్నింగ్**

ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద ఎస్సీ రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. సర్వే చేయడానికి వచ్చిన అధికారులతో రైతులు వాగ్వాదానికి దిగారు. ఏళ్లుగా తాము అసైన్డ్ భూముల్లోనే పంటలు పండిస్తున్నామని రైతులు స్పష్టం మిగతా 02లో

ప్రజా పాలనతో

## తెలంగాణ రైజింగ్

### సీఎం రేవంత్ రెడ్డి

02

- తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం..
- పబ్లిక్ గార్డెన్స్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ





కేసీఆర్, రేవంత్ ఆస్తులపై విచారణకు

## సిద్ధమా?

02

గోడలపైరాతలురాసేరేవంత్‌కుప్యాలెస్ఎక్కడిది?

సీఎంతమ్ముళ్లుఏరోస్పేస్‌కంపెనీలు ఎలా పెట్టారు?

- మా నాన్నకు 933 ఎకరాలు ఉన్నట్టు చూపిస్తే రాసి ఇచ్చేస్తాం
- కేసీఆర్ కు ఉన్నది 67 ఎకరాలే
- సీఎంకు ఇన్ని ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయి?
- సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్

## అస్తిత్వ పోరాట ప్రతీక తెలంగాణ

03



ప్రజా పాలన దినోత్సవం వేడుకల్లో మంత్రి లక్ష్మణ్ కుమార్

- సాయుధ పోరాటం నుంచి రైతాంగ పోరాటం వరకు మరువలేని చరిత్ర
- అభివృద్ధికి సహకరిస్తున్న వారికి ధన్యవాదాలు..

యూట్యూబర్

## వైష్ణవి భర్త హత్య

- నిజామాబాద్ నడిబొడ్డున దారుణం
- కారులో వచ్చి కత్తులతో దాడి..
- అక్కడికక్కడే మరణించిన హరిబాబు
- ముగ్గురు నిందితుల పరార్

02





అధికారులపైకి

## వీధి కుక్కలు

వదిలిన బాధితులు

- ఫిర్యాదులు పట్టించుకోలేదని నిరసన
- బెడదపై బాధితుల వెరైటీ ఆందోళన

02

ఇదీ AI

ముద్ర



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శుక్రవారం 18.09.2026
www.mudranews.in | @mudranews



## భోజనానికి సమయం కేటాయించండి



**వేగంగా తినడం కంటే నెమ్మదిగా తినడంపై దృష్టి పెట్టండి. ఇలా చేయడం వల్ల కడుపు నిండిన భావన త్వరగా గుర్తించే అవకాశం ఉంటుంది.**

# ఎన్నికల సందడి

**(మొదటి పేజీ తరువాయి)**

తీన్మార్ మల్లన్న పదవీ కాలం వచ్చే మార్చితో ముగియనుంది.
గత ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారు కూడా ఈసారి కొత్తగా నమూనా ఫారమ్-18 (Form-18) ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవడం తప్పనిసరి అని ఈసీ స్పష్టం చేసింది. పాత ఓటరు జాబితా ఆధారంగా నేరుగా పేరు నమోదు చేయబడదని స్పష్టం చేసింది. దరఖాస్తుతో పాటు అవసరమైన విద్యా అర్హత సర్టిఫికెట్ల ధ్రువీకరించిన కాపీలను జతచేయాల్సి ఉంటుంది. అర్హులైన పట్టభద్రులు CEO అధికారిక వెబ్‌సైట్ https://ceotelangana.nic.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. లేదా నిర్ణీత ఫారమ్‌ను పూర్తి చేసి అవసరమైన పత్రాలతో ERO / AERO / డెసిగ్నేటెడ్ అధికారులకు నేరుగా కానీ, పోస్ట్ ద్వారా కానీ అందజేయవచ్చని సీఈఓ కార్యాలయం తెలిపింది.

**ఈ ప్రక్రియకు సంబంధించిన వివరాలు..**

సెప్టెంబర్ 28న ఓటర్ల నమోదు ప్రక్రియకు నోటిఫికేషన్
నవంబర్ 1, 2026 అర్హత తేదీగా ఓటర్ల జాబితా తయారీ
నవంబర్ 6 వరకు ఫారం-18 దరఖాస్తుల స్వీకరణ
నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల
నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ
డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రచురణ
గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు తెలంగాణ సీఈఓ కీలక సూచనలు
ఇప్పటికే ఓటర్ల జాబితాలో పేరున్నవారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి
ఫారం-18తో పాటు ధ్రువీకరించిన విద్యార్హత పత్రాలు సమర్పించాలి
ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు సీఈఓ తెలంగాణ వెబ్‌సైట్‌లో అవకాశం
ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, డిజిగ్నేటెడ్ అధికారుల వద్ద ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తులు
పోస్టు ద్వారా ఫారం-18 దరఖాస్తుల సమర్పణకు అవకాశం

# అమెరికా 100% టారిఫ్స్




**ముద్ర, బిజినెస్ బ్యూరో:**
రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల ఎగుమతులపై 100 శాతం టారిఫ్‌లకు వీలుకల్పించే బిల్లుకు అమెరికా చట్టసభల్లో ఆమోదం లభించింది. దీనిపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేస్తే.. భారత్‌పై నూరుశాతం సుంకాలు పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ ఆంక్షల బిల్లును ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని వెల్లడించింది.
'గతంలో చెప్పినట్టుగానే భారత్ తన 140 కోట్లమంది ప్రజలకు ఇంధన భద్రతను కల్పించడానికి కట్టుబడి ఉంది. మారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వేర్వేరు వనరుల నుంచి ఇంధన దిగుమతులను కొనసాగిస్తాం. రష్యాతో చమురు వాణిజ్యం అంశంపై అమెరికా ప్రతినిధులతో ఇప్పటికే చర్చించాం. ద్వైపాక్షిక సంబంధాలపై మాత్రమే కాకుండా అంతర్జాతీయ ఇంధన మార్కెట్ల స్థిరత్వంపై కూడా ఈ బిల్లు ప్రభావం చూపించే అవకాశం ఉందని స్పష్టంగా తెలియజేశాం.
భారత వాణిజ్య, ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను భారత ప్రభుత్వం తీసుకుంటుందని యూఎస్‌కు ఇప్పటికే చెప్పాం. ఈ బిల్లు చట్టరూపం దాల్చితే భారత వాణిజ్యంపై పడే ప్రభావాలను ఎదుర్కొనేందుకు సంబంధిత సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం'' అని కేంద్ర విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది.

# యూట్యూబర్ వైష్ణవి భర్త దారుణ హత్య

**ముద్ర, నిజామాబాద్:**
నిజామాబాద్ నగరంలో గురువారం సాయంత్రం జరిగిన దారుణ హత్య కలకలం రేపింది. ఆర్‌ఆర్ చౌరస్తాలోని థియేటర్ సమీపంలో కూరగాయలు అమ్మే ప్రాంతానికి కారులో వచ్చిన ముగ్గురు వ్యక్తులు హరిబాబు అనే వ్యక్తిపై కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు చెపుతున్నారు. నిందితులు ముందస్తు పక్కా పథకం ప్రకారమే కొబ్బరి కాయలు కోసే కత్తితో దాడి చేయడంతో చిత్తరి హరిబాబు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. హత్య సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. నగర ఏసీపీ ప్రకాశ్ స్పాట్‌ను పరిశీలించి ఘటనకు సంబంధించిన వివరాలను ఆరా తీశారు.

**కారులో వచ్చి..**
**హత్య చేసి అదే కారులో పరార్**



ముగ్గురు వ్యక్తులు కారులో సంఘటనా స్థలానికి వచ్చి క్షణాల వ్యవధిలో హరిబాబుపై దాడి చేసినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు సమాచారం. హత్య అనంతరం నిందితులు అక్కడి నుంచి అదే కారులో పరారైనట్లు తెలుస్తోంది. నిందితులు ఇతర జిల్లాకు చెందిన వారిగా పోలీసులు చెపుతున్నారు. పోలీసు శాఖకు సవాలుగా మారిన ఈ హత్య కేసులో నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే ఆ బృందాలు సాంకేతికతను ఆధారంగా చేసుకుని నిందితుల ఆచూకీని కనిపెట్టే పనిలో ఉన్నట్లుగా సమాచారం.

**యూట్యూబర్ వైష్ణవి హత్య కేసుతో లింకు ఉందా?**
మృతుడు చిత్తరి హరిబాబు ప్రముఖ యూట్యూబర్ వైష్ణవి భర్తగా స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఆ కేసుకు సంబంధించిన కక్షలే తాజా హత్యకు కారణమా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. నిందితులు ఇతర జిల్లాకు చెందిన వారిగా అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో మృతుడికి, నిందితులకు సంబంధం ఏమిటో తెలుస్తే హత్యకు కారణాలు తెలిసే అవకాశలున్నాయి. అయితే, యూట్యూబర్ వైష్ణవి హత్య కేసుతో ప్రస్తుత హత్యకు సంబంధం ఉందా లేదా అన్నది విషయం పోలీసుల దర్యాప్తులో స్పష్టమైతే హత్యకు అసలు కారణం తెలిసే అవకాశం ఉందంటున్నారు. ముగ్గురు నిందితులు ఎవరు.. వారు ఏ జిల్లాకు చెందినవారు? హత్యకు ఉపయోగించిన వాహనం ఎవరిది? అనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తెలిసే అవకాశాలున్నాయి.

# బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి

**(మొదటి పేజీ తరువాయి)**
ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద ఎస్సీ రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. సర్వే చేయడానికి వచ్చిన అధికారులతో రైతులు వాగ్వాదానికి దిగారు. ఏళ్లుగా తాము అసైన్డ్ భూముల్లోనే పంటలు పండిస్తున్నామని రైతులు స్పష్టం చేశారు. ఉన్నట్టుండి ఇప్పుడెందుకు సర్వే చేస్తున్నారంటూ అధికారులను నిలదీశారు. సర్వే చేసి ఆ భూములను ఏం చేస్తారని ప్రశ్నించారు. ఒకవేళ తమ భూములు లాక్కునే ఆలోచన చేస్తే మాత్రం ఊరుకునేది లేదంటూ రెవెన్యూ అధికారులకు రైతులు మాస్ వార్నింగ్ ఇచ్చారు.

**సీఎం ఆదేశాలతో రంగంలోకి రెవెన్యూ యంత్రాంగం**
ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ భూములపై నెల రోజుల్లో లెక్కలు తేల్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాల నేపథ్యంలో రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి క్షేత్రస్థాయి పరిశీలన ప్రారంభించారు. మర్కుక్ తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు పాత రికార్డులను వెలికితీసి పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కలెక్టరేట్ నుంచి ఏడీ సుదర్శన్ మర్కుక్ చేరుకోగా, ఆర్డీవో చంద్రకళ కూడా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

**22-ఏ వివాదం నుంచి ఫామ్‌హౌస్ భూముల దాకా..**
రాష్ట్రంలో ప్రైవేట్ భూములు పెద్ద సంఖ్యలో 22-ఏ నిషేధిత జాబితాలోకి వెళ్లిపోయాయని బీఆర్ఎస్, బీజేపీ నేతలు చేస్తున్న విమర్శల నేపథ్యంలో ఈ చర్చ మొదలైంది. అయితే 22-ఏలోని భూముల్లో ప్రభుత్వ, అటవీ, అసైన్డ్, చెరువు తదితర శాశ్వత నిషేధిత కేటగిరీలతో పాటు నిజమైన ప్రైవేట్ వివాద భూములను వేరు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం చెబుతోంది. సమస్య పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీ, రెగ్యులరైజేషన్ చర్యలను కూడా ప్రభుత్వం ప్రస్తావించింది.

**బీఆర్ఎస్ కౌంటర్ ఏంటి?**
రేవంత్ రెడ్డి ఆరోపణలను బీఆర్ఎస్ నేతలు రాజకీయ ఆరోపణలుగా కొట్టిపారేస్తున్నారు. తమ కుటుంబానికి చెందిన ఆస్తులు చట్టబద్ధంగా ఉన్నాయని, అక్రమాలు నిరూపిస్తే చట్టపరమైన చర్యలను ఎదుర్కొనేందుకు సిద్ధమని బీఆర్ఎస్ వాదిస్తోంది. కేసీఆర్, రేవంత్ కుటుంబాల ఆస్తులపై న్యాయపరమైన విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**ఇప్పుడు అసలు ప్రశ్న..**
**నివేదికలో ఏముంటుంది?**
అసెంబ్లీ వేదికగా మొదలైన 22-ఏ భూముల వివాదం ఇప్పుడు నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూముల పరిశీలనకు చేరింది. ప్రభుత్వ భూమి ఎంత? అసైన్డ్ భూమి ఏమైనా ఉందా? భూముల బదలాయింపులు నిబంధనలకు అనుగుణంగానే జరిగాయా? అనే అంశాలపై అధికారుల నివేదిక కీలకం కానుంది. 30 రోజుల్లో సమర్పించనున్న విచారణ నివేదికలో వెలువడే వివరాల ఆధారంగానే తదుపరి చర్యలు ఉండనున్నాయి. దీంతో తెలంగాణ రాజకీయాల్లో భూముల అంశం రాబోయే రోజుల్లోనూ ప్రధాన రాజకీయ చర్చగా కొనసాగే అవకాశం ఉంది.

# నలభైల్లో ఉద్యోగ గండం




**ముద్ర, ఢిల్లీ :**
భారత కార్పొరేట్ రంగంలో కొత్త ఆందోళన మొదలైంది. ముఖ్యంగా నలభై నుంచి నలభై ఐదేళ్ల వయసున్న మధ్య వయసు ఉద్యోగుల్లో తమ ఉద్యోగ భద్రతపై తీవ్రమైన భయాలు వ్యక్తమవుతున్నాయి. ఒరాకిల్, అడిడాస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు ఇటీవల చేపట్టిన ఉద్యోగాల కోతలు ఈ ఆందోళనలకు మరింత ఆజ్యం పోశాయి. ఒకప్పుడు అనుభవానికి పెద్దపీట వేసిన కంపెనీలు, ఇప్పుడు అదే అనుభవజ్ఞులైన ఉద్యోగులను ఎందుకు తొలగిస్తున్నాయి? దీని వెనుక ఉన్న కారణాలు ఏమిటి?

**అధిక జీతాలే భారంగా మారాయా?**
కంపెనీలు ఉద్యోగుల తొలగింపునకు నిర్దిష్ట వయసును ప్రామాణికంగా పెట్టుకున్నాయని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు. అయితే, నలభై ఏళ్లు పైబడిన వారు సాధారణంగా అధిక జీతాలతో కూడిన సీనియర్, మేనేజీరియల్ హోదాల్లో ఉంటారు. ప్రస్తుతం చాలా కంపెనీలు తమ నిర్వహణ ఖర్చులను తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా సంస్థాగత పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నాయి. బృందాలను ఏకీకృతం చేయడం, మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, కొన్ని పనులను ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టూల్స్‌కు అప్పగించడం వంటి చర్యలు తీసుకుంటున్నాయి. ఈ క్రమంలో అధిక జీతాలు తీసుకునే సీనియర్ స్థాయి ఉద్యోగాలు సహజంగానే ప్రమాదంలో పడుతున్నాయి.

**ఒరాకిల్, అడిడాస్‌లో ఇదే పరిస్థితి**
టెక్ దిగ్గజం ఒరాకిల్.. 2026 మే నాటికి తన ప్రపంచవ్యాప్త ఉద్యోగుల సంఖ్యను 1,62,000 నుంచి 1,41,000కు తగ్గించుకోనున్నట్లు ప్రకటించింది. ఒకవైపు ఉద్యోగులను తొలగిస్తూనే, మరోవైపు ఏఐ, క్లౌడ్, డేటా సెంటర్ల వంటి భవిష్యత్ టెక్నాలజీలపై భారీగా పెట్టుబడులు పెడుతోంది. ఈ కోతల్లో భాగంగా భారత్‌లోని ప్రొడక్ట్ ఇంజనీరింగ్ బృందాలపై కూడా ప్రభావం పడినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, కచ్చితమైన సంఖ్యపై ఇంకా స్పష్టత రాలేదు. అలాగే, ప్రముఖ స్పోర్ట్స్ బ్రాండ్ అడిడాస్ కూడా గురుగ్రామ్‌లోని తన ఇండియా టెక్నాలజీ కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరిస్తోంది. దీనివల్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, డేటా సైంటిస్టులు వంటి టెక్ ఉద్యోగులపై ప్రభావం చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. మారుతున్న వ్యాపార అవసరాలకు అనుగుణంగా కొన్ని టెక్నాలజీ విభాగాల్లో కోతలు విధిస్తున్నట్లు కంపెనీ ధృవీకరించింది.

**ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో కోతలు**
ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో ఉద్యోగాల తొలగింపు ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. 2026 సెప్టెంబర్ ఆరంభం నాటికే దాదాపు 300 కంపెనీల్లో 1,28,000 మందికి పైగా ఉద్యోగాలు కోల్పోయారు. ఈ సంఖ్య 2025 మొత్తం సంవత్సరంలో జరిగిన లేఆఫ్స్‌ను ఇప్పటికే దాటిపోయింది. భారత్‌లో కూడా వ్యయ నియంత్రణ ఒత్తిళ్లు, ఏఐ టెక్నాలజీల వేగవంతమైన విస్తరణ వంటి కారణాలతో కొన్ని నైపుణ్యాలున్న ఉద్యోగాలకు డిమాండ్ తగ్గుతోంది.

**అనుభవం ఒక్కటే సరిపోదు..**
ఈ మారుతున్న కార్పొరేట్ వాతావరణంలో కేవలం అనుభవం మాత్రమే ఉద్యోగానికి గ్యారెంటీ ఇవ్వలేకపోతోంది. ప్రస్తుత టెక్నాలజీలతో అనుభవాన్ని జోడించినప్పుడే దానికి విలువ ఉంటోందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా నలభై ఏళ్లు దాటిన వారికి ఉద్యోగం కోల్పోతే ఆర్థికంగా, వ్యక్తిగతంగా తీవ్ర పరిణామాలు ఉంటాయి. కుటుంబ బాధ్యతలు, పిల్లల చదువులు, దీర్ఘకాలిక ఆర్థిక కట్టుబాట్ల కారణంగా వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. అందుకే, నిరంతరం కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం (అప్‌స్కిల్లింగ్), మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమను తాము మార్చుకోవడం అత్యంత కీలకమని నిపుణులు సూచిస్తున్నారు.

# అధికారులపైకి వీధి కుక్కలు

**ముద్ర, ముంబై:**
ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన ఆందోళనకారులు వినూత్నంగా నిరసన తెలిపారు. అధికారుల మొండి వైఖరికి నిరసనగా ఏకంగా వీధి కుక్కలను పట్టుకెళ్లి ప్రభుత్వ కార్యాలయంలోని అధికారుల టేబుల్ పైనే వదిలారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.
మహారాష్ట్రలోని నాసిక్‌లో వీధి కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై బాధితులు ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు.
దీంతో సహనం కోల్పోయిన ప్రతిపక్ష శివసేన విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు విక్రమ్ వినూత్న రీతిలో నిరసనకు దిగారు. ఇందులో భాగంగా నిఫ్పహాడ్ నగర్ పంచాయతీ ఆఫీస్ చీఫ్ ఆఫీసర్ ధరేజ్ కార్యాలయానికి వెళ్లారు. ఆయన ఆఫీస్ గదిలో ఉండగానే లోపలికి ప్రవేశించి, అధికారుల టేబుళ్లు కుర్చీలపై ఆ కుక్కలను వదిలిపెట్టారు. అధికారులకు సమస్య తీవ్రతను కళ్లకు కట్టేందుకే తాము ఈ పద్ధతిని ఎంచుకున్నామని ఆందోళనకారులు తెలిపారు. కుక్కలు తిరుగుతుండటంతో అధికారులు, సిబ్బంది కొద్దిసేపు బెంబేలెత్తిపోయారు. నిరసన కార్యక్రమం ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## కేసీఆర్ ఫాంహౌస్ పై
# యాక్షన్ షురూ

**(మొదటి పేజీ తరువాయి)**
చేశారు. ఉన్నట్టుండి ఇప్పుడెందుకు సర్వే చేస్తున్నారంటూ అధికారులను నిలదీశారు. సర్వే చేసి ఆ భూములను ఏం చేస్తారని ప్రశ్నించారు. ఒకవేళ తమ భూములు లాక్కునే ఆలోచన చేస్తే మాత్రం ఊరుకునేది లేదంటూ రెవెన్యూ అధికారులకు రైతులు వార్నింగ్ ఇచ్చారు.

**సీఎం ఆదేశాలతో రంగంలోకి రెవెన్యూ యంత్రాంగం**
ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ భూములపై నెల రోజుల్లో లెక్కలు తేల్చాలని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాల నేపథ్యంలో రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి క్షేత్రస్థాయి పరిశీలన ప్రారంభించారు. మర్కుక్ తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు పాత రికార్డులను వెలికితీసి పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కలెక్టరేట్ నుంచి ఏడీ సుదర్శన్ మర్కుక్ చేరుకోగా, ఆర్డీవో చంద్రకళ కూడా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# ప్రజా పాలనతో తెలంగాణ రైజింగ్



**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
తెలంగాణ వ్యాప్తంగా 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ' వేడుకలు సెప్టెంబర్ 17న అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ నాంపల్లిలోని చారిత్రాత్మక పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పబ్లిక్ గార్డెన్స్‌కు చేరుకునే ముందు గన్ పార్క్ వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను స్మరిస్తూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పబ్లిక్ గార్డెన్స్‌లో పోలీసు బలగాల నుంచి రేవంత్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
వేడుకల్లో భాగంగా సీఎం ప్రసంగిస్తూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, స్వేచ్ఛ, సామాజిక న్యాయమే పునాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన 'ప్రజా పాలన'ను అందిస్తోందని స్పష్టం చేశారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# మరో దశలోకి సెమీ కండెక్టర్ రంగం

**ముద్ర, ఢిల్లీ:**
భారత సెమీకండక్టర్ రంగం రెండో దశలోకి అడుగుపెట్టిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ స్థాయికి చేరుకోవడానికి ప్రపంచ దేశాలకు దశాబ్ద కాలం పట్టగా.. భారత్ మాత్రం కేవలం నాలుగేళ్లలోనే ఆ లక్ష్యాన్ని సాధించిందని తెలిపారు. సెమీకాన్ ఇండియా సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ''కమర్షియల్ చిప్‌ల ఉత్పత్తికి అవసరమైన సామర్థ్యాన్ని పెంచుకునే దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ రంగంలో ప్రపంచ దేశాల నమ్మకాన్ని భారత్ సాధించింది. అంతర్జాతీయ భాగస్వామ్యాలతో సెమీకండక్టర్ విభాగంపై దేశ విశ్వాసం మరింత బలపడింది. ఈ రంగానికి యువతే కీలకం. వారి నైపుణ్యాలను మెరుగుపరచడంపైనే భారత్ ప్రత్యేక దృష్టి సారించింది. చిప్‌ల డిజైన్, తయారీలో యువతకు తగిన శిక్షణ ఇస్తున్నాం. సెమీకండక్టర్ లక్ష్యాలను నెరవేర్చడంలో వారే కీలకం'' అని మోదీ అన్నారు. ఇటీవల జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు కూడా భారత్‌పై ప్రపంచ దేశాల విశ్వాసాన్ని ప్రతిబింబించిందని ఆయన గుర్తు చేశారు. సెమీకండక్టర్ ఇండియా-2026 ఈవెంట్ ఢిల్లీలో సెప్టెంబర్ 17 నుంచి 19 వరకు కొనసాగనుంది. 52 దేశాల నుంచి 600 పైగా కంపెనీలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయి.

# కేసీఆర్, రేవంత్ ఆస్తులపై విచారణకు సిద్ధమా?

**ముద్ర, హైదరాబాద్:**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ ఆస్తులపై సీఎం చేసిన ఆరోపణలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ముఖ్యమంత్రి విషప్రచారం చేస్తున్నారని, ఇందుకు ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్‌కు ఉన్నది 1,000 ఎకరాలు కాదని, కేవలం 67 ఎకరాలు మాత్రమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రే అసెంబ్లీ వేదికగా అంగీకరించారని ఆయన గుర్తుచేశారు. కేటీఆర్ ముఖ్యమంత్రికి ఓ సవాల్ విసిరారు. 'కేసీఆర్ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మా కుటుంబం ఆస్తులపై పూర్తిస్థాయి విచారణకు మేము సిద్ధం. మరి పుట్టినప్పటి నుంచి మీ ఆస్తులపై విచారణకు మీరు సిద్ధమా?' అని రేవంత్ ప్రశ్నించారు.
కేసీఆర్ వ్యవసాయాన్ని ప్రేమించే నిజమైన రైతు అని, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ ఆయన సాగు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కొందరు భూమిని ఒక వ్యాపార వస్తువుగా చూస్తే, కేసీఆర్ మాత్రం దానిని ఎంతో పవిత్రంగా భావిస్తారని పేర్కొన్నారు. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములపై అనవసర రాద్ధాంతం చేస్తూ రేవంత్ రెడ్డి 'సెల్ఫ్ గోల్' చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. కేసీఆర్ తండ్రికి వందల ఎకరాల ఆస్తి ఉండేదని, చింతమడకలోని తమ పాత ఇంటిని ప్రభుత్వ పాఠశాల కోసం విరాళంగా ఇచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. 22ఏ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడతామని ఆయన పునరుద్ఘాటించారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
శుక్రవారం 18.09.2026
www.mudranews.in | @mudranews



**సహజమైన ఆహారాన్ని ఎంచుకోండి**

గింజలు, పచ్చి కూరగాయలు, తాజా పండ్లు వంటి కొంత గట్టిగా ఉండే సహజ ఆహారాలను ఆహారంలో భాగంగా చేసుకోవచ్చు.



## పోలీసు ఉద్యోగాలకు రాత పరీక్ష తేదీలు విడుదల



**ముద్ర, హైదరాబాద్** : పోలీసు ఉద్యోగాలకు రాత పరీక్ష తేదీలను తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి (టీఎస్ ఎల్ పీఆర్ బీ) విడుదల చేసింది. ఎస్ఐ అభ్యర్థులకు నవంబర్ 29న, కానిస్టేబుల్ పోస్టులకు డిసెంబర్ 20న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. హోంశాఖ పరిధిలోని పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్ పీఎఫ్ ), అగ్నిమాపక, జైళ్ల శాఖల్లో 7,437 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసు ఉద్యోగాలకు రాష్ట్ర వ్యాప్తంగా 5,77,064 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలంగాణ పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డ్ (TSLPRB) ఛైర్మన్ వి.వి శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో ఎస్ ఐ పోస్టులకు 1,60,756 మంది, కానిస్టేబుల్ పోస్టులకు 3,89,356 మంది దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు.

## కేసీఆర్ కుటుంబానికి అంత భూమి ఎక్కడి నుంచి వచ్చింది

**- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**



**ముద్ర, దిల్లీ:** కేసీఆర్ కుటుంబానికి అంత భూమి ఎక్కడి నుంచి వచ్చింది.. విచారణ జరగాల్సిందేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబం భూముల గురించి సీఎం సీఎం రేవంత్‌రెడ్డి చాలా వివరంగా చెప్పారన్నారు. ‘‘2009 ఎన్నికల అఫిడవిట్‌లో కేసీఆర్‌కు భూములు లేవు. 2014 నాటికి 35 ఎకరాలు వచ్చాయి. 2018 నాటికి భూములు పెరగడంతో పాటు.. 2023లో 53 ఎకరాలు చూపించారు. 2026లో కేటీఆర్ 67 ఎకరాలు కొన్నారు. 2023 నాటికి 123 ఎకరాలు కేటీఆర్ కుటుంబం పేరిట వచ్చాయి. అఫిడవిట్‌లో ఉన్న ఆస్తులకు, వాళ్లు చెప్పేవాటికి పొంతన లేదు. 22ఏ విషయంలో ఎక్కడో అధికారుల తప్పిదం ఉండొచ్చు.. దానిపై కూడా విచారణ జరుగుతుంది. బీఆర్‌ఎస్ నేతలు స్పీకర్ తల్లిపై వాడిన భాష, పోలీసుల పట్ల వారు వ్యవహరించిన తీరు సరికాదు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు దాడి చేశారని అంటే నిజమేనేమో అనుకున్నాం.. కానీ తర్వాత వీడియోలు చూస్తే వాళ్ల ఎమ్మెల్యేలే దాడి చేసినట్లు ఉంది. తెలంగాణలో గజం భూమిలేని పేదలు 60 శాతానికి పైగా ఉన్నారు. మీనాక్షి నటరాజన్ ఇన్‌ఛార్జిగా రావడంతో తెలంగాణ కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగింది. తెలంగాణకు ఇప్పటి వరకు చేసిన ఇన్‌ఛార్జిలు అందరూ బాగానే చేశారు.

## భూ కబ్జా ఆరోపణలు అవాస్తవం

**- అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి**



**ముద్ర, హైదరాబాద్**: నానక్‌రామ్ గూడలో భూ కబ్జా ఆరోపణలపై చంద్రశేఖర్ రెడ్డి స్పందించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ వీడియో విడుదల చేశారు. ‘‘నానక్‌రామ్‌గూడలో నేను, సునీల్ కలిసి రైతుల దగ్గర చట్టబద్ధంగా 10 ఎకరాలు కొనుగోలు చేశాం. అందులో సునీల్ మూడు ఎకరాలు తీసుకున్నారు. భూమికి సంబంధించిన పత్రాలన్నీ మా వద్ద ఉన్నాయి. మంత్రీ కాస్మోసిస్ భవనం గేట్లు పగులగొట్టారని, సెక్యూరిటీ సిబ్బందిని బెదిరించారన్న ఆరోపణలు అవాస్తవం. అక్రమంగా భూమిలోకి వెళ్లలేదు. మాపై వచ్చిన ఆరోపణలన్నీ పూర్తి అవాస్తవం’’ అని పేర్కొన్నారు. తనపై కేసు నమోదైన నేపథ్యంలో చంద్రశేఖర్‌రెడ్డి వివరణ ఇచ్చారు.

## కేసీఆర్‌కు వందల ఎకరాలుంటే
## అఫిడవిట్‌లో తప్పులు రాశారా?



**ముద్ర, హైదరాబాద్**: బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యమకారులకు అప్పులే మిగిలాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఉద్యమకారులకు ఆస్తులు తగ్గితే.. కేసీఆర్ కు రూ.లక్షల కోట్లు వచ్చాయని ఆరోపించారు. సీఎం రేవంత్, ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శల నేపథ్యంలో పొంగులేటి స్పందించారు. ‘‘2004 వరకు కేసీఆర్‌కు ఒక్క ఎకరా భూమి కూడా లేదు. ఎకరా భూమి కూడా లేదని ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కేసీఆర్‌కు ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఎన్నికల అఫిడవిట్ ద్వారా కల్వకుంట్ల ముఠా అడ్డంగా దొరికింది. పుట్టుకతోనే కేసీఆర్‌కు వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ అంటున్నారు. లాంటప్పుడు అఫిడవిట్‌లో తప్పులు రాశారా?లేకుంటే ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారా?ఉద్యమకారుల త్యాగాల పునాదులపై రూ.లక్షల కోట్ల ఆస్తులు సంపాదించారు’’ అని పొంగులేటి ప్రశ్నించారు.

## బావిలో దూకి ప్రేమ జంట ఆత్మహత్య



**ముద్ర, అమరావతి** : పెళ్లికి పెద్దలు అంగీకరించకపోవడంతో మనస్తాపానికి గురైన ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అనకాపల్లి జిల్లాలో గురువారం చోటుచేసు కుంది. పెందుర్తికి చెందిన ఇద్దరు మైనర్లు (17) ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నారు. ఈ క్రమంలో కొంతకాలంగా ఇద్దరి మధ్య ప్రేమ చిగురించింది. ఇద్దరూ మైనర్లు కావడంతో వివాహానికి పెద్దలు నిరాకరించినట్లు తెలిసింది. దీంతో మనస్తాపానికి గురై బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్టు సమాచారం. స్థానిక సీహెచ్‌సీలో పోస్టుమార్టం నిర్వహించారు. ఘటనపై ఎస్ఐ ఆర్.ధనుంజయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అస్తిత్వ పోరాట ప్రతీక తెలంగాణ..



**సాయుధ పోరాటం నుండి రైతాంగ పోరాటం వరకు మరువలేని చరిత్ర..**
**జిల్లా అభివృద్ధికి సంక్షేమానికి సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు..**
**ప్రజా పాలన దినోత్సవం వేడుకల్లో మంత్రి లక్ష్మణ్ కుమార్..**

**ముద్ర, కరీంనగర్:** ముద్ర, కరీంనగర్: తెలంగాణ రాష్ట్రం కేవలం భౌగోళిక ప్రాంతం కాదని, అస్తిత్వ పోరాటానికి ప్రతీక అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీస్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ చిత్ర మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ నిజాం పాలన నుంచి విముక్తి పొంది భారతదేశంలో విలీనమైందని



గుర్తు చేశారు. ఈ చారిత్రక రోజును తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధన వరకు ప్రజలు చేసిన అనేక పోరాటాలు చరిత్రలో నిలిచిపోయాయని, ఆ పోరాట యోధులకు జోహార్లు అర్పిస్తున్నామని తెలిపారు.ప్రజల ఆకాంక్షలకు అను గుణంగా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి వివరించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు రూ.383.56 కోట్ల మేర ప్రయోజనం చేకూరిందన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ల పథకం కింద 1.58 లక్షల మంది లబ్ధిదారులకు 11.93 లక్షల సిలిండర్లు అందించగా, ప్రభుత్వం రూ.39.44 కోట్ల సబ్సిడీ చెల్లించిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 1,73,627 సర్వీసులకు రూ.190 కోట్ల విద్యుత్ బిల్లులను ప్రభుత్వం భరించిందని తెలిపారు.రైతుభరోసా కింద 1,92,628 మంది రైతులకు రూ.206.82 కోట్లు జమ చేశామని, సన్నధాన్యం బోనస్ కింద 28,659 మంది రైతులకు రూ.71.17 కోట్లు అందించామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల తొలి విడతలో 10,969 ఇళ్లు మంజూరు కాగా, 8,974 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని, ఇప్పటివరకు రూ.222 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. జిల్లాలో 1.30 లక్షల మందికి నెలకు రూ.29.99 కోట్ల చొప్పున ఆసరా పింఛన్లు అందుతున్నాయని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో 47,798 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, 98,482 మంది కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేశామని మంత్రి తెలిపారు. 3.22 లక్షల కుటుంబాలకు ప్రతి నెలా 6,063 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఈ ఏడాది 25,088 మందికి ఉచిత శస్త్రచికిత్సలు చేయించి రూ.72.50 కోట్లు ఖర్చు చేశామన్నారు. భూభారతి చట్టం అమల్లో భాగంగా జిల్లాలో సమగ్ర భూసర్వే చేపడుతున్నామని, తొలిదశలో 70 గ్రామాలను నోటిఫై చేశామని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ఆరుతడి పంటలు, పప్పు దినుసులు, నూనెగింజలు, చిరుధాన్యాలు, కూరగాయల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఆయిల్‌పామ్ సాగుకు కూడా సబ్సిడీలు అందిస్తున్నామని పేర్కొన్నారు. చొప్పదండిలో రూ.37 కోట్లతో నిర్మించిన 100 పడకల ప్రాంతీయ వైద్యశాల ప్రారంభానికి సిద్ధంగా ఉందని, మానకొండూరులో రూ.17.5 కోట్లతో 30 పడకల ఆసుపత్రి నిర్మాణంలో ఉందన్నారు. కొత్తపల్లిలో రూ.15 కోట్లతో ఆయుష్ ఆసుపత్రి, మెడికల్ కళాశాల ఆవరణలో రూ.26 కోట్లతో నర్సింగ్ కళాశాల భవన నిర్మాణం కొనసాగుతున్నాయని వివరించారు.సంక్షేమ గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, దివ్యాంగుల సంక్షేమం తదితర కార్యక్రమాలు కూడా జిల్లాలో కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, జర్నలిస్టులు, ప్రజలకు మంత్రి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతంలోనే ప్రపంచ స్థాయి వైద్య విద్య అందుబాటులోకి రావాలి

**- మంత్రి దామోదర రాజనర్సింహ**

**ముద్ర, హైదరాబాద్** : వైద్య విద్యార్థులు నేరుగా రోగులపై ప్రయోగాలు చేయకుండా, సాంకేతిక పరిజ్ఞానంతో ముందే నైపుణ్యం సంపాదించేందుకు సిమ్యులేషన్ ల్యాబ్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డిలోని ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజీ హాస్పిటల్ లో నూతనంగా నిర్మించిన లెర్నింగ్ హాల్ కాంప్లెక్స్ , క్లినోవా స్కిల్ & సిమ్యులేషన్ ల్యాబ్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హై–ఫిడిలిటీ సిమ్యులేటర్ ద్వారా విద్యార్థు లు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే తీరును సురక్షిత వాతావరణంలో నేర్చుకుం టారు.ఇది భవిష్యత్తులో మెరుగైన వైద్యులను తయారు చేస్తుంది. ఎంఎన్ఆర్ సంస్థలు 2001 నుంచి వైద్య సేవలు అందిస్తూ, ప్రస్తుతం 760 పడకల ఆసుపత్రి ద్వారా చుట్టుపక్కల గ్రామీణ ప్రజలకు సేవలు అందిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, డీఎంఈ డా.వాణి, ఎంఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ ఎం.ఎన్. రాజు, వైస్ చైర్మన్ రవి వర్మ మంతెన పాల్గొన్నారు.

# ‘టెక్నాలజీని అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీ’





**- వారణాసి ‘సేవా సంకల్ప్ అభియాన్’ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు**

**ముద్ర, ఢిల్లీ** : ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినం, ఆయన 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని వారణాసిలో నిర్వహించిన ‘సేవా సంకల్ప్ అభియాన్’ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. కాశీ విశ్వనాథుడిని దర్శించుకున్న అనంతరం రుద్రాక్ష్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. భారత్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరని అన్నారు. మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని, సుమారు 11 కోట్ల మంది రైతులు పీఎం కిసాన్ ద్వారా లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యలను కూడా ఆయన ప్రస్తావించారు.గతంలో ఆయుధాల కోసం భారత్ ఇతర దేశాలపై ఆధారపడేదని, ప్రస్తుతం దేశంలోనే ఆయుధాల ఉత్పత్తి జరుగుతోందని చంద్రబాబు అన్నారు. “టెక్నాలజీని అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీ” అని వ్యాఖ్యానించారు. మహిళా సాధికారత కోసం పలు పథకాలు, చట్టపరమైన చర్యలు చేపట్టారని తెలిపారు.

అలాగే ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రస్తావిస్తూ ఆపరేషన్ సిందూర్‌ను చంద్రబాబు ప్రస్తావించారు. అయోధ్య సమస్య పరిష్కారమైందని పేర్కొన్న ఆయన.. భవిష్యత్తులో అయోధ్యలో వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం







**విశ్వకర్మ సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా**
**కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తా**
**మంత్రి వివేక్ వెంకటస్వామి**

**ముద్ర ప్రతినిధి, మెదక్:** విశ్వకర్మల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని. విశ్వకర్మ సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తానని, కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తామని కార్మిక, గనుల, భూగర్భ శాఖ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం కలెక్టరేట్ లో, మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో నిర్వహించిన భగవాన్ విశ్వకర్మ జయంతిలో ముఖ్య అతిథిగా మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్, కలెక్టర్ ప్రతిమా సింగ్ తో కలిసి పాల్గొన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. విశ్వకర్మల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విశ్వకర్మల కోసం ఏటీసీలలో కోర్సు ప్రారంభించేలా సిఫారసు చేస్తామన్నారు. రాజీవ్ యువ వికాసంలో అవకాశం కల్పిస్తామన్నారు. విశకర్మలు నూతన టెక్నాలజీ అందిపుచ్చుకోవాలని సూచించారు. విశ్వకర్మ సమస్యలన్నీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ డీవీ.శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్ మెంచు నగేష్, ఆర్డీఓ రమాదేవి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఉపేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతిరాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ శివరామకృష్ణ, పంచాయతి రాజ్ ఎస్ఈ నర్సింలు, డిఎస్పీ ప్రసన్న కుమార్, ఇన్స్పెక్టర్ మహేష్, విశ్వకర్మ జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు పూనా రవి చారి, శ్రీనివాస్ చారి, సంగయ్య చారి, శంకర్ దయాల్ చారి, శ్రీనివాస్ చారి మిన్పూర్, నరసింహ చారి, వేణు చారి, కరాటే నగేష్ చారి, రాచపల్లి శ్రీనివాస్ చారి, ప్రవీణ్ చారి, మహేశ్వ రాచారి ఆచార్యులు, నవీన్ చారి, చదువుల యాదగిరి, శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు లక్ష్మీకాంతం చారి, సత్యనారాయణ చారి, శంకరయ్య చారి, విశ్వకర్మ సభ్యులు, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గంగాధర్, అశోక్ శ్రీనివాస్ చౌదరి, బాని తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ప్రముఖ వైద్యులు డా. నవీన్ చారి జెండా ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

***ఎం.పి రఘు నందన్ రావు పూజలు:**

మెదక్ పట్టణంలో రామాదాసు చౌరస్తాలో విశ్వకర్మ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. పూజలు నిర్వహించారు. ఎంపీ మాట్లాడుతూ... ప్రపంచానికి పనిముట్లు తయారు చేసి అందించిన ఘనత విశ్వకర్మలదే అన్నారు. మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను పక్కదారి పట్టిస్తున్న క్రమంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో విశ్వకర్మలను గుర్తించి భావితరాలకు చేతి వృత్తులను వారసత్వ సంపదగా అందించాలని చేయుత లాంటి కార్యక్రమాలు యంగ్ జనరేషన్ టెక్నాలజీ సిస్టమ్ లో అభివృద్ధికి భారత ప్రభుత్వం ముందడుగు వేస్తుందని అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, నాయకులు రంజిత్ రెడ్డి రాజీ రాములు, వడ్ల జనార్ధన్, ఆవుసుల రాజు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శుక్రవారం 18.09.2026
www.mudranews.in
@mudranews
mudratv



నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నాడు 'దాశరథి'.. నైజాం పాలనలో 'బండెనక బండి కట్టి'.. పాటలతో ఉద్యమాన్ని రగిలించిన నేల ఇదీ.. తెలంగాణ రక్తంలోనే కవిత్వం ఉంది.. కవులు, కళాకారులకు ఈ నేల పుట్టినిల్లు.. అందుకే మీలోని రచయితను మేల్కొలపండి.. కవితలు, వ్యాసాలు, ఏవైనా సరే.. మేం ప్రచురిస్తాం.. మన 'ముద్ర'లో ఎడిటోరియల్ గా మీ భావాలను వ్యక్తీకరించండి..

మీ రచనలు పంపాల్సిన వాట్సాప్ నం.: +91 98496 23744
అలాగే ఈ-మెయిల్ కూడా చేయొచ్చు: mudradaily@gmail.com




శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో (Brahmotsavams) భాగం గా మూడో రోజు గురువారం ఉదయం శ్రీమలయప్పస్వామి (Lord Malayappa) యోగ నరసింహుని అలంకారంలో సిం హ వాహనం (Simha Vahanam)పై దర్శనమిచ్చారు.

స్వామివారి దివ్య మంగళరూపాన్ని దర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వాహనం ముందు గజరాజులు ఠీవిగా నడుస్తుండగా, భక్త బృందాల భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష, మంగళవాయిద్యాల నడుమ సింహ వాహనసేవ అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. సింహరూప దర్శనం మనలో ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, పట్టుదలను, విజయస్ఫూర్తిని మేల్కొలుపుతుందని ఆధ్యాత్మిక విశ్వాసం. సోమరితనాన్ని వీడి కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగేందుకు సింహ వాహనసేవ స్ఫూర్తినిస్తుందని అర్చకులు తెలిపారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్న జీయర్‌స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ పాల్గొన్నారు.



## 72 ఏళ్ల ఖైరతాబాద్
# గణపతి వైభవం
### బడా గణేష్ పూర్తి చరిత్ర ఇదే



ఖైరతాబాద్ బడా గణేష్ ఉత్సవాల వెనుక ఎంతో ఘనమైన మరియు ఆసక్తికరమైన చరిత్ర ఉంది. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎమ్మెల్యే సింగరి శంకరయ్య 1954లో ఈ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ ప్రజలను ఏకం చేసేందుకు గణేష్ ఉత్సవాలను ఒక వేదికగా మలచుకున్న స్ఫూర్తితోనే, హైదరాబాద్‌లో కూడా ప్రజలలో ఆధ్యాత్మిక చైతన్యం సమైక్యతను పెంపొందించడానికి ఖైరతాబాద్‌లో మొదటిసారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆరంభంలో కేవలం ఒకే ఒక్క అడుగు ఎత్తుతో నిరాడంబరంగా ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.

కాలక్రమేణా ఈ ఉత్సవాలు ఊహించని రీతిలో ప్రాచుర్యం పొందాయి. ప్రతి సంవత్సరం విగ్రహం ఎత్తును ఒక్కో అడుగు పెంచుకుంటూ రావడం ఈ బడా గణేష్ ప్రత్యేక సంప్రదాయంగా మారింది. ఈ పద్ధతి భక్తుల్లో తీవ్రమైన ఉత్సుకతను పెంచడంతో పాటు, ఖైరతాబాద్ గణేశుడిని దేశంలోనే అత్యంత ప్రసిద్ధ విగ్రహాలలో ఒకటిగా నిలిపింది. ఇలా పెరుగుతూ వచ్చిన విగ్రహం ఎత్తు 2014 నాటికి సరిగ్గా 60 అడుగులకు చేరుకుంది. ఆ తర్వాత సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ నిబంధనలు మరియు నిమజ్జనం వేళ ఎదురయ్యే సాంకేతిక సవాళ్లను దృష్టిలో ఉంచుకొని ఉత్సవ కమిటీ విగ్రహ పరిమాణాన్ని కొంత వరకు నియంత్రించడం ప్రారంభించింది. అంతేకాకుండా, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఇటీవల కాలంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌కు స్వస్తి చెప్పి, పూర్తిగా పర్యావరణహితమైన మట్టితోనే ఈ భారీ విగ్రహాన్ని రూపుదిద్దుతున్నారు.

ఈ మహా గణపతి ప్రతిమను తయారు చేయడం వెనుక ఎంతోమంది కళాకారుల నెలల తరబడి శ్రమ దాగి ఉంది. తమిళనాడుకు చెందిన ప్రముఖ శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్ ఆధ్వర్యంలో వందలాది మంది కుమ్మరి, ఇనుప పనివారు, రంగుల కళాకారులు దాదాపు మూడు నుంచి నాలుగు నెలల పాటు రాత్రింబవళ్లు శ్రమించి ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దుతారు. ప్రతి ఏటా ఒకే రూపంలో కాకుండా, పంచముఖ, సప్తముఖ, ద్వాదశ ఆదిత్య, శ్రీ శక్తిపీఠ వినాయకుడి వంటి భిన్నమైన శాస్త్రోక్త అవతారాలలో విగ్రహాన్ని ఆవిష్కరించడం ఇక్కడి మరొక ప్రత్యేకత. అలాగే, తాపేశ్వరం సురుచి ఫుడ్స్ వారు సమర్పించే వేల కిలోల బరువుండే భారీ మహాలడ్డు కూడా ఒకప్పుడు ఈ ఉత్సవాల ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

నవరాత్రుల కాలంలో ఖైరతాబాద్ ప్రాంగణం ఒక ఆధ్యాత్మిక సాగరంగా మారుతుంది. తెలుగు రాష్ట్రాల నుంచే కాక దేశనలుమూలల నుంచి రోజుకు లక్షలాది మంది భక్తులు వినాయకుడి దర్శనం కోసం తరలివస్తారు. ముఖ్యమంత్రులు, గవర్నర్లు, సినీ ప్రముఖులు మొదలుకొని సామాన్యుల వరకు అందరూ ఇక్కడ స్వామివారిని దర్శించుకుంటారు. 11వ రోజున జరిగే శోభాయాత్ర హైదరాబాద్ నగరంలోనే అత్యంత వైభవంగా సాగుతుంది. ప్రత్యేకంగా తయారు చేసిన భారీ ట్రాలీపై స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్లి, క్రేన్ల సహాయంతో హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేస్తారు. ఒక అడుగుతో మొదలైన ఖైరతాబాద్ గణపతి ప్రస్థానం, నేడు హైదరాబాద్ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా మారి ఆసియాలోనే అతిపెద్ద గణేష్ ఉత్సవాలలో ఒకటిగా నిలవడం నిజంగా విశేషం.



### మన ఆలోచనలే మన
# భవిష్యత్తు

మన జీవితంలో ఎదురయ్యే పరిస్థితులు ఎప్పుడూ మన చేతుల్లో ఉండకపోవచ్చు. కానీ ఆ పరిస్థితులను మనం ఎలా స్వీకరిస్తామో, వాటికి ఎలా స్పందిస్తామో మాత్రం మన చేతుల్లోనే ఉంటుంది. మంచి ఆలోచనలు మనలో ధైర్యాన్ని, ఆశను, ముందుకు వెళ్లాలనే సంకల్పాన్ని పెంచుతాయి.

కష్టాలు వచ్చినప్పుడు 'ఇది ఎందుకు నాకు వచ్చింది?' అని బాధపడటం కంటే, 'దీని నుంచి నేను ఏమి నేర్చుకోవాలి?' అని ఆలోచించడం మంచిది. సమస్యను చూసే దృక్పథం మారితే, సమస్యను ఎదుర్కొనే శక్తి కూడా పెరుగుతుంది.

మనలోని నమ్మకం మన ప్రయాణానికి బలమైన పునాది. ఇతరులు మనల్ని నమ్మకపోయినా, మన లక్ష్యంపై మనకు నమ్మకం ఉంటే ప్రయత్నాన్ని కొనసాగించవచ్చు. చిన్న ప్రయత్నమే అయినా ప్రతిరోజూ కొనసాగిస్తే అది క్రమంగా పెద్ద విజయానికి దారి తీస్తుంది. ప్రతికూల ఆలోచనలు మన శక్తిని తగ్గిస్తాయి. "నా వల్ల కాదు" అనే ఆలోచనకు బదులుగా 'నేను ప్రయత్నిస్తాను' అనే ఆలోచనను అలవాటు చేసుకోవాలి. ప్రతి సమస్యకు వెంటనే పరిష్కారం దొరకకపోయినా, ప్రశాంతంగా ఆలోచిస్తే కొత్త మార్గం కనిపించే అవకాశం ఉంటుంది.

మన భవిష్యత్తును మార్చేది అదృష్టం మాత్రమే కాదు. మన ఆలోచనలు, నిర్ణయాలు, అలవాట్లు, కృషి కూడా ఎంతో ప్రభావం చూపు తాయి. అందుకే మనసులో మంచి ఆలోచనలు పెంచుకుంటూ, లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ప్రతిరోజూ ఒక అడుగు ముందుకు వేయాలి. 'మన పరిస్థితులు మన భవిష్యత్తును నిర్ణయించవు.. మన ఆలోచనలు, కృషి మన భవిష్యత్తును నిర్మిస్తాయి.'




**సెప్టెంబర్ 18 శుక్రవారం వెబ్ సిరీస్‌లు డిఫరెంట్ ఓటీటీల్లో అందుబాటులోకి వచ్చాయి. మరి ఏ మూవీస్ ఎందులో స్ట్రీమింగ్ అవుతున్నాయో ఓసారి చూస్తే...**

OTT Release

**ఇరుముడి:** నెట్ ఫ్లిక్స్‌లో (Netflix) తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీలో వచ్చింది.
**తుడక్కమ్:** మార్షల్ ఆర్ట్స్ యాక్షన్ థ్రిల్లర్ తుడ క్కమ్. 'జియో హాట్ స్టార్'లో మలయాళంతో పాటు తెలుగులో అందుబాటులో ఉంది.
**మొద రాత్రి:** రొమాంటిక్ కామెడీ మూవీ మొదరాత్రి. ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స (Netflix) నుంచి తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లోనూ అందుబాటులోకి వచ్చింది.
**బోల్డ్ థ్రిల్లర్ ఇరుట్టరై:** బోల్డ్ హారర్ థ్రిల్లర్ ఇరుట్టరై డైరెక్ట్‌గా ప్రముఖ తెలుగు ఓటీటీ ఆహా (Aha)లో స్ట్రీమింగ్ అవుతోంది.

**మూవీస్ / వెబ్ సిరీస్ కంప్లీట్ లిస్ట్**

నెట్ ఫ్లిక్స్–ద స్కాండల్ (కొరియన్ సిరీస్), జాకీర్ ఖాన్ (హిందీ కామెడీ షో), ఫ్లాయిడ్ మేవెదర్ Vs మేనీ పక్వియో (ఇంగ్లీష్ మూవీ – సెప్టెంబర్ 19), స్టాప్ దట్ ట్రైన్ (సెప్టెంబర్ 20).
అమెజాన్ ప్రైమ్ వీడియో–రామ్ అండ్ లీలా (తమిళ మూవీ), యూ ప్లస్ మీ: ఎగైనస్ట్ ద వరల్డ్ (ఇంగ్లీష్ మూవీ).
జియో హాట్ స్టార్–తుడక్కమ్ (తెలుగు డబ్బింగ్ మూవీ), లీ క్రోనిన్స్ ద మమ్మీ, మాబ్ ల్యాండ్ (ఇంగ్లీష్ సిరీస్).
ఆహా తమిళ్ – ఇరుట్టరై (బోల్డ్ థ్రిల్లర్ మూవీ).
ఈటీవీ విన్ – తోలుబొమ్మలు (యూత్ కామెడీ సిరీస్).
సన్ నెక్స్ట్ – అంగీకారం (తమిళ మూవీ).
యాపిల్ టీవీ ప్లస్ – స్లో హార్సెస్ సీజన్ 6 (ఇంగ్లీష్ సిరీస్).



# చిరు కాకాలో స్నేహా!
### మెగాస్టార్‌కి జోడీగా?

మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కాకా' (Kaaka) పై టాలీవుడ్‌లో రోజురోజుకూ అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి విడుదలైన ప్రచార చిత్రాలు, గ్లింప్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఓ క్రేజీ రూమర్ ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. అప్పట్లో అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను ఎంతగానో అలరించిన ప్రముఖ సీనియర్ నటి స్నేహా.. ఇప్పుడు మెగాస్టార్ సరసన నటించే గోల్డెన్ ఛాన్స్ కొట్టేసినట్లు తెలుస్తోంది.

ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, 'కాకా' చిత్రంలో స్నేహ చిరంజీవి భార్య పాత్రలో కనిపించనున్నారట. ఈ వార్త నిజమైతే కచ్చితంగా ఇది అభిమానులకు పండగలాంటి వార్తే అవుతుంది. కొన్నేళ్ల క్రితం ఒక ఇంటర్వ్యూలో స్నేహ మాట్లాడుతూ.. తన కెరీర్‌లో మెగాస్టార్ చిరంజీవితో ఒక్కసారైనా స్క్రీన్ షేర్ చేసుకోవాలని, అది తన చిరకాల కోరిక అని మనసులోని మాటను బయటపెట్టారు. ఆనాడు ఆమె పంచుకున్న కల ఇప్పుడు నెరవేరబోతుండటం విశేషం. వివాహం తర్వాత సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి, సెకండ్ ఇన్నింగ్స్‌లో చాలా సెలెక్టివ్‌గా మంచి ప్రాజెక్ట్స్ మాత్రమే ఎంచుకుంటున్న స్నేహకు.. ఈ సినిమా ద్వారా తెలుగు తెరపై మరోసారి భారీ రీఎంట్రీ లభించినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఇదిలా ఉంటే, ఈ చిత్రంలో చిరంజీవి పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉండబోతోంది. ఆక్వా పరిశ్రమలో ఒక సాధారణ సూపర్‌వైజర్‌గా 'కె. సత్యం' అనే విలక్షణ పాత్రలో మెగాస్టార్ కనిపించనున్నారు. పైకి చాలా కూల్‌గా, సాధారణంగా కనిపించే ఈ పాత్ర వెనుక ఒక బలమైన ఎమోషనల్ బ్యాక్‌డ్రాప్ ఉన్నట్లు గ్లింప్స్ చూస్తే స్పష్టమవుతోంది. మరోవైపు, మలయాళ యువ నటి అనస్వరా రాజన్ ఈ చిత్రంలో అత్యంత కీలకమైన 'అమ్ములు పాప' అనే పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా కథా గమనాన్ని మలుపు తిప్పే ఈ పాత్ర చిత్రానికే గుండెకాయ లాంటిదని మేకర్స్ ప్రకటించడం విశేషం.

ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ భారీ మాస్ ఎంటర్‌టైనర్‌ను 2027 జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయడానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. త్వరలోనే నటి స్నేహ ఎంట్రీపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## దేశాన్ని ఊపేస్తున్న
# హనుమాన్ అంశ్
### మూవీలో ఏముంది?

కొద్ది రోజులుగా ఇండస్ట్రీ మొత్తం ఒకే మూవీ గురించి మాట్లాడుకుంటుంది. కేవలం 2 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా ఇప్పుడు వరల్డ్ వైడ్‌గా ఓ సెన్సేషన్. చిన్న సినిమాగా విడుదలై ఎవరి ఊహాలకు అందని రీతిలో బిగ్ సక్సెస్ అందుకున్న మూవీ హనుమాన్ అంశ్.



ఇప్పుడు ఈ మూవీని తెలుగులో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ సమర్పణలో సెప్టెంబర్ 18న (శుక్రవారం) తెలుగులో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇది ఓ ఆధ్యాత్మిక బయోగ్రాఫికల్ డ్రామా. ఆగస్ట్ 7న హిందీలో రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఊహించని సక్సెస్ అందుకుంది. అసలు మూవీ ఎందుకంత పాపులర్.. అసలేంటీ స్టోరీ అనేది ఓసారి చూస్తే..

1900 – 1973 మధ్య కాలంలో జీవించిన ఆధ్యాత్మిక గురువు, హనుమాన్ భక్తుడు నీమ్ కరోలి బాబా జీవిత కథ, ఆయన చేసిన బోధనల ఆధారంగా విశాల్ చతుర్వేది 'హనుమాన్ అంశ్' రూపొందించారు. మూవీలో శోభిత్ శ్రీవాత్సవ ప్రధాన పాత్ర పోషించగా చందన్ ఆనంద్, పూర్ణిమ తివారి తదితరులు కీలక పాత్రల్లో పోషించారు. రాగిణి సోనా, నమ్రతా సింగ్, అనుప్రియా నగర్, డా. విశాల్ చతుర్వేది నిర్మించారు. 'డివైన్ డిటూర్' బుక్ ఆధారంగా మూవీ రూపొందించారు.

**నీమ్ కరోలి బాబా జీవిత కథ**

నీమ్ కరోలి బాబాను లక్ష్మణ్ నారాయణ్ శర్మ అని పిలుస్తారు. ఉత్తర ప్రదేశ్‌లోని అక్బర్‌పూర్ ప్రాంతంలో జన్మించిన ఈయన.. చిన్న వయసులోనే.. ఆధ్యాత్మిక చింతన మొదలవుతుంది. 'మనిషి ఎందుకు పుడతాడు?', 'మరణం అంటే ఏమిటి?', 'మనిషి ఎందుకు బాధపడతాడు?', 'ఈ జీవితానికి అసలు అర్థం ఏమిటి?' లాంటి ప్రశ్నలు మొదలవుతాయి.

ఆయనకు 'నీమ్ కరోలి బాబా' అనే పేరు ఎందుకు వచ్చింది? బాబా జీవితంతో అత్యంత అనుబంధం ఉన్న ప్రదేశం కైన్చీ ధామ్ (Kainchi Dham), ఉత్తరాఖండ్. 1964లో అక్కడ ఆశ్రమం, హనుమాన్ ఆలయం ఏర్పడింది. తర్వాత కైన్చీ ధామ్ ఆయన భక్తులకు ప్రముఖ కేంద్రంగా మారింది. యాపిల్ సంస్థల అధినేత స్టీవ్ జాబ్స్, ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లి, అనుష్క శర్మ లాంటి వ్యక్తులు ఆయన్ను కలవడం ప్రపంచ వ్యాప్తంగా బాబా పేరు ప్రసిద్ధి చెందింది.

**అసలెందుకు చూడాలి..**

అమ్మకోసం అన్వేషణ – ఈ మూవీ స్టోరీ అప్పటి స్వతంత్ర భారతంలో స్టార్ట్ అవుతుంది. లక్ష్మీ నారాయణ్ శర్మ (నీమ్ కరోలి బాబా) అనే చిన్న బాలుడు చిన్నప్పుడే తన తల్లి మరణించడంతో తీవ్ర దుఃఖంలో మునిగిపోతాడు. భగవంతుడిని గుర్తిస్తేనే మళ్లీ తన అమ్మను తాను చూడగలననే బలమైన నమ్మకంతో అప్పుడే ఇల్లు వదిలి అమ్మ, దేవుని కోసం అన్వేషణ ప్రారంభిస్తాడు.

డివోషనల్ జర్నీ – దేవుడిని వెతుకుతూ ఆ బాలుడు చేసే ప్రయాణంలో ఉత్తర భారతదేశంలోని ఎన్నో ఆలయాలు, ప్రముఖ పుణ్యక్షేత్రాలు, అడవులు, నదులు, ఆధ్యాత్మిక నగరాల్లో తిరుగుతాడు. కఠిన నియమాలు పాటిస్తూ భక్తితో బంధాలన్నీ వదిలేస్తాడు. హనుమంతుడిని ప్రసన్నం చేసుకుంటే ఆయనే తనను శ్రీరాముడి దగ్గరకు చేరుస్తాడని నమ్ముతాడు.

మానవ సేవే మాధవ సేవ – దేవుడు ఎక్కడో లేడని..ఇతరులకు సాయం చేయాలనే మంచి మనసులోనే ఉన్నాడని తెలుసుకుంటాడు. మానవ సేవే మాధవ సేవగా గుర్తిస్తాడు.

బాబాగా మార్పు – అలా మానవ సేవలో పరమార్థం తెలుసుకున్న ఆ బాలుడు ఆ తర్వాత నీమ్ కరోలి బాబాగా మారతాడు. 'అందరినీ ప్రేమించు.. అందరికీ అన్నం పెట్టు. ఎల్లప్పుడూ రామున్ని స్మరించు' అనే నినాదంతో ప్రజలకు ఆధ్యాత్మిక బోదనలు చేస్తాడు. అలా బాబా మహిమల వల్ల ప్రజలు ఆయన్ను 'హనుమాన్ అంశ్'గా కొలుస్తారు. మరి ఈ విశేషాలన్నీ సినిమాలో మీరు చూడొచ్చు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శుక్రవారం 18.09.2026
www.mudranews.in | @mudranews



## నమలడం మెదడుకూ మేలు చేయొచ్చు



ఆహారాన్ని నమలడం వల్ల దవడ, దంతాల చుట్టూ ఉన్న నరాలు ఉత్తేజితమై మెదడు కార్యకలాపాలకు సానుకూల ప్రభావం ఉండొచ్చని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

# తెలంగాణ క్రీడా శక్తిని మరింత బలోపేతం చేద్దాం

**ఎల్.బి.స్టేడియంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు**



**ముద్ర, హైదరాబాద్** : తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఎల్ బీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ & ఎండీ డాక్టర్ ఏ. సోనీబాలా దేవి, ఐఎఫ్ఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ గత రెండున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి అనేక వినూత్న కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. క్రీడాకారుల అవస రాలకు అనుగుణంగా పలు కీలకమైన, క్రియాశీలక కార్యక్ర మాలను అమలు చేస్తూ స్పోర్ట్స్ అథారిటీ క్రీడాకారులకు మరింత చేరువవుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రీడా ప్రతిభను వెలికితీయడం, యువతను క్రీడల వైపు ఆకర్షించడం, క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, సదుపాయాలు అందించడం లక్ష్యంగా స్పోర్ట్స్ అథారిటీ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ఆమె వివరించారు.ఎన్నో పోరాటాలు, త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో నిలిచినట్టే క్రీడారంగంలోనూ దేశంలో అగ్రగామిగా ఎదగాల్సిన అవసరం ఉందని డాక్టర్ సోనీబాలా దేవి అన్నారు. ఈ లక్ష్య సాధనకు క్రీడా సమాజం మొత్తం చిత్తశుద్ధితో సమష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, కోచ్‌లు, సిబ్బంది, క్రీడాకారులు, తల్లిదండ్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**ముద్ర, కూకట్‌పల్లి** : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీ నగర్ జాతీయ రహదారి వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజలకు విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భారత ఉపరాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర సాయుధ పోలీసు బలగాల 10 కంటింజెంట్లు నిర్వహించిన మార్చ్‌పాస్ట్ ఆకట్టుకుంది. తెలంగాణ విమోచన పోరాట అమరులకు ఘనంగా నివాళులర్పించారు. 800 మందికి పైగా కళాకారులు బోనాలు, డప్పులు, గుస్సాడి తదితర తెలంగాణ సాంప్రదాయ జానపద కళారూపాలను ప్రదర్శించారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమర యోధులు, అమరవీరుల కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన సామూహిక "వందే మాతరం" ఆలపనలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ..."తెలంగాణ విమోచన దినోత్సవం మన చరిత్రలో అత్యంత కీలకమైన రోజు. నిజాం నిరంకుశ పాలన నుంచి ప్రజలకు విముక్తి లభించి, హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని మనం స్మరించుకోవాలి. ఈ స్వేచ్ఛ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయమైనవి. సర్దార్ వల్లభభాయ్ పటేల్ దృఢమైన నాయకత్వంలో 'ఆపరేషన్ పోలో' ద్వారానే హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. ఈ చారిత్రక సత్యాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉంది. సమరయోధుల స్ఫూర్తితో దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడుకోవాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు, వివిధ మోర్చాల బాధ్యులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలానగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ



**ముద్ర, కూకట్‌పల్లి** : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలానగర్ డివిజన్‌లోని పి.జె.ఆర్. విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ శ్రీ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, "తెలంగాణ విమోచన దినోత్సవం మన చరిత్రలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజు. తెలంగాణ ప్రజల హక్కులు, స్వేచ్ఛాయుత జీవితం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ఈ రోజున స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు మరియు సామాజిక న్యాయ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. తెలంగాణ సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుంది" అని పేర్కొన్నారు. అనంతరం ఆయన జాతీయ జెండాకు సెల్యూట్ చేసి, దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడేందుకు పౌరులంతా తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు .

## సమస్యల పరిష్కారానికి కీలక చర్చలు



**ముద్ర, హైదరాబాద్, సెప్టెంబర్ 17:** విద్యారంగంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, ఏవీఎన్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణిని కలిసి పలు అంశాలపై చర్చించారు.ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీలు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీల భర్తీ, బదిలీలు–పదోన్నతులకు వార్షిక క్యాలెండర్ విడుదల, ఎస్ఎస్ఏ, కేజీబీవీ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రస్తావించారు.ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్ పునర్వ్యవస్థీకరణలో టీపీయూఎస్ ప్రతినిధులకు స్థానం కల్పించాలని కోరారు. దీర్ఘకాలంగా పదోన్నతులు లేకుండా పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు జీహెచ్‌ఎం, ఎంఈఓ పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలోని 260 అప్‌గ్రేడెడ్ హైస్కూళ్లలో జీహెచ్‌ఎం పోస్టులను భర్తీ చేయడంతో పాటు ప్రతి మండలానికి రెగ్యులర్ ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయాలని కోరారు. జీహెచ్‌ఎం, ఎంఈఓ పోస్టులను ముందుగా పదోన్నతుల ద్వారా భర్తీ చేసి, అనంతరం బదిలీల ప్రక్రియ చేపట్టాలని సూచించారు.విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, పౌర బాధ్యతలను పెంపొందించే లక్ష్యంతో '25 కోట్ల పిల్లల కల ' కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో పెయింటింగ్, ఎలొక్యూషన్ పోటీలు నిర్వహించాలనే ప్రతిపాదనను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.విద్యారంగ అభివృద్ధితో పాటు ఉపాధ్యాయులు, ఉద్యోగుల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో నిరంతరం చర్చిస్తూ కృషి చేస్తామని ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, ఏవీఎన్ రెడ్డి తెలిపారు.

## తెలంగాణ అభివృద్ధికి పునరంకితం కావాలి

**సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పిలుపు**
**సింగరేణి భవన్‌లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు**



**ముద్ర, సింగరేణి భవన్** : తెలంగాణ రాష్ట్ర ఇంధన అవసరాలను సమర్థవంతంగా తీర్చడం ద్వారా రాష్ట్ర పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధిలో సింగరేణి తనవంతు కీలక పాత్ర పోషించాలని సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి అన్నారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశాలు ఉన్నందున, థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును తగినంతగా సరఫరా చేస్తూ రాష్ట్ర ఇంధన భద్రతకు సింగరేణి మరింతగా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గురువారం సింగరేణి భవన్‌లో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటు దేశ పురోభివృద్ధిలో ప్రతీ ఉద్యోగి తనవంతు బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణికి ప్రత్యేక స్థానం ఉందని సీఎండీ పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధి, రాష్ట్ర ప్రయోజనాలు, దేశ పురోగతిని దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.సింగరేణి సాధిస్తున్న విజయాల్లో కార్మికులు, ఉద్యోగులు, అధికారుల, యూనియన్ నాయకుల అందరి భాగస్వామ్యం ఉందని పేర్కొంటూ, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈడీ(కోల్ మూవ్ మెంట్ ) శ్రీ బి.వెంకన్న , జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) శ్రీ టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పాలనలో యువతకు ఉద్యోగాలు కరువు

**జక్కిడి శివచరణ్‌రెడ్డి**
**"మేరీ డిగ్రీ కా క్యా?" ప్రచారంతో కేంద్రంపై ఒత్తిడి తెస్తాం**

**ముద్ర, హైదరాబాద్, సెప్టెంబర్ 17:** కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి యువతను ప్రధాని నరేంద్ర మోదీ మోసం చేశారని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి ఆరోపించారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ యువజన కాంగ్రెస్ చేపట్టిన "మేరీ డిగ్రీ కా క్యా?" ప్రచారంలో భాగంగా గాంధీభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ సెప్టెంబర్ 16న మధ్యప్రదేశ్‌లో ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. దేశవ్యాప్తంగా కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు.కేంద్ర ప్రభుత్వంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని శివచరణ్‌రెడ్డి విమర్శించారు. కేంద్రంలోని ఖాళీ పోస్టులను దశలవారీగా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ తరచూ "అచ్చేదిన్" గురించి మాట్లాడుతున్నారని, అయితే యువతకు ఉద్యోగాలు లభించకపోవడంతో వారి పరిసితి భిన్నంగా ఉందని విమర్శించారు. బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు సైతం యువతకు ఉద్యోగాలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.కేంద్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న పోస్టులను సంవత్సరంలోపు దశలవారీగా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే వచ్చే ఏడాది ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని నివాసం, రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీల నివాసాల వద్ద నిరసనలు చేపడతామని హెచ్చరించారు.కాగా, కేంద్ర ప్రభుత్వ తాజా అధికారిక వివరాల ప్రకారం ఖాళీ పోస్టుల సంఖ్య, నియామకాల వివరాలను సంబంధిత మంత్రిత్వ శాఖలు, విభాగాల వారీగా నిర్వహిస్తున్నాయి. 2022–23 నుంచి 2025–26 మధ్య ఎస్ఎస్‌సీ వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాల కోసం సుమారు 3.61 లక్షల మంది అభ్యర్థులను సిఫారసు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం రాజ్యసభకు తెలిపింది.

## తెలంగాణ విలీన పోరాట యోధుల స్ఫూర్తితో
# అరాచక శక్తులను గద్దె దించుతాం

**సెప్టెంబర్ 17 పోరాటంపై కాంగ్రెస్, బీజేపీ చెబుతున్నవన్నీ అబద్ధాలే**
**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత**



**ముద్ర, హైదరాబాద్, సెప్టెంబర్ 17:** తెలంగాణ విలీన పోరాట యోధుల స్ఫూర్తితో ప్రస్తుత అరాచక శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో జెండా ఎగురవేసిన అనంతరం ఆమె మాట్లాడారు.సెప్టెంబర్ 17కు సంబంధించి కాంగ్రెస్, బీజేపీలు భిన్నమైన రాజకీయ కథనాలను ప్రచారం చేస్తున్నాయని కవిత విమర్శించారు. నాటి పోరాటం ఒక మతానికి వ్యతిరేకంగా జరిగినది కాదని, ప్రజలు తమకు జరిగిన అన్యాయాలపై సంఘటితంగా పోరాడారని పేర్కొన్నారు.వట్టికోట ఆళ్వార్‌స్వామి, సురవరం ప్రతాపరెడ్డి, రావి నారాయణరెడ్డి వంటి నాయకులు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేశారని తెలిపారు. ఆంధ్ర మహాసభల ద్వారా ప్రజలను సంఘటితం చేశారని, కాళోజీ, దాశరథి, షోయాబుల్లాఖాన్, మగ్దూం మొహియుద్దీన్ వంటి కవులు, రచయితలు కూడా ప్రజల్లో చైతన్యం కల్పించారని పేర్కొన్నారు.నాటి జాగీర్దార్లు, జమీందార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో హిందువులు, ముస్లింలు సహా వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారని కవిత అన్నారు. దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీ వంటి పోరాట యోధులు ప్రజా ప్రతిఘటనకు ప్రతీకలుగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజలను సంఘటితం చేయడంలో మల్లు స్వరాజ్యం, అరుట్ల కమలాదేవి, సురవరం ప్రతాపరెడ్డి తదితరుల పాత్ర ఉందన్నారు.కాంగ్రెస్, బీజేపీలు సెప్టెంబర్ 17 చరిత్రను తమ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా వివరిస్తున్నాయని కవిత ఆరోపించారు. నాటి పోరాట సమయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ లేవని ఆమె వ్యాఖ్యానించారు. ప్రజలే తమను తాము రక్షించుకునేందుకు పోరాటాలు చేశారని పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లోనూ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ రక్షణ సేన పనిచేస్తుందని కవిత అన్నారు. ఈ పోరాటంలో మతం, కులం, పేద, ధనిక అనే తేడాలు ఉండవని, అందరి హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. "ఆనాటి పోరాట స్ఫూర్తిని తీసుకుని ఇప్పుడున్న అరాచక శక్తులను గద్దె దించేందుకు ప్రజలు పోరాడాలి" అని పిలుపునిచ్చారు.

## 19 నుండి 23 వరకు శిల్పారామంలో పూంపుహార్

**"మెగా హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్‌పో" 19న ప్రారంభించనున్న తమిళనాడు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి పి. మధన్ రాజా**



**ముద్ర, హైదరాబాద్ :** ఈ నెల 19 నుండి 23 వ తేదీ వరకు శిల్పారామంలో పూంపుహార్ పేరుతో "మెగా హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్‌పో" నిర్వహిస్తున్నట్లుతమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (పూంపుహార్) అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్ వెల్లడించారు. తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ అయిన తమిళనాడు హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ "పూంపుహార్" పేరుతో 19 నుండి 23 వరకు శిల్పారామంలో "మెగా హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్‌పో" లో తమిళనాడు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన నైపుణ్యం కలిగిన కళాకారులు తయారు చేసిన అనేక రకాల అద్భుతమైన హస్తకళా ఉత్పత్తులను ప్రదర్శించనున్నట్లు చెప్పారు. ఈ ప్రదర్శన ద్వారా తమిళనాడు వైవిధ్యమైన సాంప్రదాయ హస్తకళా వారసత్వాన్ని ప్రజలకు పరిచయం చేయడం జరుగుతుందని వివరించారు. ఈరోజు ఆయన విడుదల చేసిన ప్రకటన లో ఈ ప్రదర్శనను తమిళనాడు ప్రభుత్వ సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి పి. మధన్ రాజా 19 న ఉదయం గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. అమృత జ్యోతి హాజరు కానున్నారు. ఈ ప్రదర్శనలో కాంస్య విగ్రహాలు, ఇత్తడి సంప్రదాయ దీపాలు, తంజావూరు చిత్రాలు, తంజావూరు ఆర్ట్ ప్లేట్లు, పేపియర్–మాచే బొమ్మలు, చెక్క శిల్పాలు, రాతి శిల్పాలు, ఇత్తడి కళాఖండాలు, మట్టి మరియు టెర్రకోట ఉత్పత్తులు, చెరకు /కేన్ ఫర్నిచర్, అరటి నార ఉత్పత్తులు, జనపనార (జ్యూట్ ) ఉత్పత్తులు, తాటి ఆకుల ఉత్పత్తులు, ఫ్యాషన్ ఆభరణాలు, ధూప ద్రవ్యాలు, సుగంధ ద్రవ్యాలు, చేతితో తయారు చేసిన వస్త్రాలు , చేనేత ఉత్పత్తులు, తదితర అనేక సాంప్రదాయ హస్తకళా ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (పూంపుహార్) అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్ వివరించారు.

## బోయిన్‌పల్లి మార్కెట్‌లో నూతన షాపింగ్ కాంప్లెక్స్

**ముద్ర, సికింద్రాబాద్, సెప్టెంబర్ 17:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయిన్‌పల్లి మార్కెట్‌లో రూ.1.60 కోట్ల నిధులతో నిర్మించనున్న నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన జరిగింది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ కలిసి శంకుస్థాపన చేశారు.మార్కెట్‌లో వ్యాపారులు, వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు స్థానిక వ్యాపారులకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.నిధుల మంజూరుకు సహకరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్‌బాబు, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ కార్యదర్శి వెంకటేష్, మార్కెట్ యార్డు కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బియ్యంతో శ్రీ వెంకటేశ్వర స్వామి రూపంలో గణనాథుడి ప్రతిష్ఠ



**ముద్ర ప్రతినిధి, రాజేంద్రనగర్:** వివిధ రకాల అందమైన ఆకృతిలో గణనాథులు ఆకట్టుకుంటున్నాయి. అందులో ఒకటి బియ్యంతో చేసిన వినాయకుడు అందరి మనసులు దోచుకుంటుంది.కోకాపేట్‌లోని ఐసీసీ బ్యాంకు వెనుక వైపు గాయత్రీ ఎంక్లేవ్, సుమ్మి రెసిడెన్సీ ప్రాంతంలో బాల గణపతి యూత్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో వినాయకుడిని ఏర్పాటు చేశారు. బియ్యంతో శ్రీ వెంకటేశ్వర స్వామి రూపంలో గణనాథుడి ప్రతిమను రూపొందించి భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు.రామచంద్ర, వీరబాబు, దుర్గాప్రసాద్, సురేష్, ఆనంద్, మణికంఠ, వెంకటలక్ష్మి, శిరీష, చంద్రశేఖర్ గౌడ్, రవి తదితరుల ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక గణపతి ఏర్పాట్లు జరిగాయి. ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.బియ్యంతో శ్రీ వెంకటేశ్వర స్వామి రూపంలో రూపొందించిన గణపతి ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో స్థానికంగా ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది. సాయంత్రం వేళల్లో పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక గణపతిని దర్శించుకుంటున్నారని నిర్వాహకులు తెలిపారు.

## హెచ్.ఏ.ఎల్ లో ఘనంగా విశ్వకర్మ జయంతి




**ముద్ర, కూకట్‌పల్లి :** హెచ్.ఏ.ఎల్. (హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్) కమ్యూనిటీ హాల్‌లో 'హెచ్.ఏ.ఎల్. విశ్వకర్మ అసోసియేషన్' ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెచ్.ఏ.ఎల్. జనరల్ మేనేజర్ మురళీకృష్ణ, డీజీఎం విఠల్ హాజరయ్యారు. శ్రీ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, వారు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మురళీకృష్ణ మాట్లాడుతూ... విశ్వకర్మను విశ్వానికే మొట్టమొదటి ఇంజనీర్, ఆర్కిటెక్ట్‌గా పరిగణిస్తారని పేర్కొన్నారు. నాటి నుండి నేటి వరకు శిల్పులు, ఇంజనీర్లు, మెకానిక్‌లు, కళాకారులు, ఫ్యాక్టరీ కార్మికులు తమ విధుల్లో ఉపయోగించే పనిముట్లు, యంత్రాలను విశ్వకర్మ జయంతి సందర్భంగా పూజించడం ఒక పవిత్రమైన ఆనవాయితీగా వస్తోందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, కన్వీనర్ కె. వెంకటాద్రి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్లు గణేష్, కర్క నాగరాజు, చంద్రరావు నాయక్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బాబీ, నాయకులు రాంచందర్, జోగారావు, ప్రవీణ్, సత్యనారాయణ, సూర్యప్రకాశ్, సురేష్, రాఘవ, జనార్దన్, శ్రీధర్, మురళి, మోహన్, సతీష్, జ్ఞానేశ్వర్, సుబ్బయ్య, కృష్ణారావులతో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## జయనగర్ కాలనీలో అన్నసమారాధన

**ముద్ర, కూకట్ పల్లి :**కూకట్ పల్లి జయనగర్ కాలనీ రోడ్ నెంబర్ 3 టీ జంక్షన్ వద్ద కిట్టి పార్టీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యుత్ ఉద్యోగుల సంస్థ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జి. బ్రహ్మేంద్ర ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు, జర్నలిస్ట్ తెల్ల హరికృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, వారితో కలిసి అన్నసమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు, కిట్టి పార్టీ సభ్యులు మరియు స్థానిక భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

ఒక్క నిమిషం అలవాటుతో ప్రారంభించండి

భోజన సమయంలో కనీసం ఒక నిమిషం నెమ్మదిగా నమలడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టడం ద్వారా ఈ అలవాటును క్రమంగా పెంచుకోవచ్చు.



## అమరుల స్ఫూర్తితో తెలంగాణను కాపాడుకోవాలి

**జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు**



**ముద్ర, కరీంనగర్** : అమరుల పోరాట స్ఫూర్తితో తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ అన్నారు. సెప్టెంబర్ 17 సందర్భంగా చింతకుంటలోని బీఆర్ ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నారదాసు లక్ష్మణరావు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం జై తెలంగాణ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజాం పాలన నుంచి తెలంగాణ విముక్తి కోసం ఎందరో అమరులు పోరాడారని గుర్తుచేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో భారత సైన్యం హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన చారిత్రక ఘట్టాన్ని వివరించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. సెక్యులర్ రాష్ట్రంగా తెలంగాణ వర్ధిల్లిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ , కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ యాదవ్ , మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్ , మాజీ కార్పొరేటర్ లు గందె మాధవి మహేష్ , మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్ , నారదాసు వసంత రావు, గంటల రేణుక ,పలు డివిజన్ ల అధ్యక్షులు ఆరే రవి గౌడ్, పటేల్ సుధీర్ రెడ్డి,నియోజక వర్గ యూత్ అధ్యక్షులు గంగాధర చందు ,నగర బీ ఆర్ ఎస్ వీ అధ్యక్షులు బొంకూరి మోహన్ , మిడిదొడ్డి నవీన్ , బోనాల శ్రవణ్ , కలర్ సత్తన్న , కమల్ గౌడ్ , నిజమొద్దిన్, సర్వర్ ,అన్వేష్ ల తో పాటు పలువురు బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో హార్వర్డ్ కోర్సులు..

**డిసెంబర్ నుంచే క్లాసులు**
**హైదరాబాద్‌లో హార్వర్డ్ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్**
**ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్**
**యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీపై ఫోకస్**
**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం**



**ముద్ర, హైదరాబాద్ :** తెలంగాణను 'గ్లోబల్ నాలెడ్జ్ హబ్'గా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక మైలురాయిని దాటింది. ప్రపంచ ప్రఖ్యాత 'హార్వర్డ్ యూనివర్సిటీ' వచ్చే డిసెంబర్ నుంచి హైదరాబాద్‌లో ఔత్సాహికులకు ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులను అందించనుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీలో యూకే హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడు కరణ్ బిలిమోరియా, బ్రిటిష్ కౌన్సిల్ డైరెక్టర్ జనక పుష్పనాథన్ సహా 30 మంది ప్రతినిధులతో కూడిన యూకే బిజినెస్ స్కూల్స్ బృందంతో సీఎం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు.

**ఫ్యూచర్ సిటీలో 30 వేల ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్**

మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా యువతకు అత్యాధునిక నైపుణ్య శిక్షణ అందించేందుకు భారత్ ఫ్యూచర్ సిటీని దాదాపు 30,000 ఎకరాల విస్తీర్ణంలో, దేశంలోనే మొట్టమొదటి నెట్–జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. అందులోనే అత్యుత్తమ ఎడ్యుకేషన్ హబ్‌ను, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎంఐటీ, పర్డ్యూ, హార్వర్డ్, వర్జీనియా టెక్ వంటి ఐవీ లీగ్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్ షోర్ క్యాంపస్‌లు, ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌లు, డ్యూయల్ డిగ్రీ కోర్సులను అందించేలా భాగస్వామ్యాలు ప్రారంభమవుతున్నాయని చెప్పారు. గ్లోబల్ విద్యాసంస్థల రాకతో ప్రపంచ స్థాయి కార్పొరేట్ దిగ్గజాల చూపు తెలంగాణ వైపు మళ్లుతుందని ధీమా వ్యక్తం చేశారు.

**గ్లోబల్ సమ్మిట్ 2026కు యూకే బృందానికి ఆహ్వానం**

దావోస్ తరహాలోనే డిసెంబర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026' కు రావాల్సిందిగా యూకే విద్యా రంగానికి చెందిన ప్రముఖులను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఫ్యూచర్ సిటీలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు అంతర్జాతీయ సంస్థలు పోటీ పడుతున్నాయని, ఇప్పటికే టీసీఎస్ రూ. 70 వేల కోట్లతో అతిపెద్ద ఏఐ డేటాసెంటర్, అమెజాన్ రూ. లక్ష కోట్ల పెట్టుబడితో డేటాసెంటర్ నిర్మాణాలు చేపడుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు ఇంగ్లీష్, జర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషా నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ప్రపంచ స్థాయి అవకాశాలను కల్పిస్తామన్నారు.

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం**

నర్సరీ నుంచి ఉన్నత విద్య వరకు, ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీలు, స్కిల్స్ యూనివర్సిటీలు , యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా రాష్ట్రంలో విద్యారంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్.. 20 మంది విద్యార్థులకు అస్వస్థత

**- పెద్దాపూర్ జెడ్పీ స్కూల్‌లో కలకలం- భోజనం తిన్న కాసేపటికే వాంతులు, కడుపునొప్పి - సదాశివపేట, సంగారెడ్డి ఆసుపత్రులకు తరలింపు**
**- వైస్ ప్రిన్సిపాల్ పరిస్థితి విషమం**

**ముద్ర, మెదక్** : సంగారెడ్డి జిల్లా పరిధిలోని పెద్దాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తీవ్ర దిగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకుంది. పాఠశాలలో మధ్యాహ్నం అందించిన ఆహారం వికటించి సుమారు 20 మంది విద్యార్థులతో పాటు వైస్ ప్రిన్సిపాల్ వెంకటేష్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన భోజనం తిన్న కొద్దిసేపటికే పలువురు విద్యార్థులు , ఉపాధ్యాయులు తీవ్రమైన కడుపునొప్పి, వాంతులతో అస్వస్థతకు లోనయ్యారు. బాధితుల పరిస్థితిని గమనించిన పాఠశాల సిబ్బంది, స్థానికులు వెంటనే అప్రమత్తమై ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు.

# డీసీసీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విలీన దినోత్సవం

ముద్ర, కరీంనగర్: తెలంగాణ రాష్ట్ర విలీన దినోత్సవం (ప్రజా పాలన దినోత్సవం) సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (DCC) కార్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ SUDA చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేసి, బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన రోజు 1948 సెప్టెంబర్ 17 అని పేర్కొన్నారు. నాటి విలీన ప్రక్రియలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ సాధన కోసం సాయుధ పోరాటం నుంచి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు అనేక పోరాటాలు జరిగాయని అన్నారు. 2014లో యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నెరవేరిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజా పాలనలో రాష్ట్రంలో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మేడిపల్లి సత్యం అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతాయని పేర్కొంటూ తెలంగాణ ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పుల అంజనీ ప్రసాద్, ఎండి తాజ్, మడుపు మోహన్, కొరివి అరుణ్ కుమార్ ,పర్వత మల్లేశం, గుమ్మడి రాజకుమార్, కాంతాల జగన్ రెడ్డి, కామ్ రెడ్డి రామ్ రెడ్డి,ముస్తాక్, పత్తి మధుకర్, అహమ్మద్ అలీ, మాదాసు శ్రీనివాస్, కుంభాల రాజకుమార్, హస్తపురం తిరుమల,మాలోతు మహాలక్ష్మి, రామిడి



తిరుపతిరెడ్డి, వంగల విద్యాసాగర్,కంకణాల అనిల్ కుమార్ గుప్తా,మూల జయపాల్, అందే శంకర్, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిలి విక్టర్, సుకుర్ మహమ్మద్, రాచర్ల పద్మ, శ్రీకాంత్, సాయిని తిరుపతి, శిల్ప తదితరులు పాల్గొన్నారు

## హరిబాబు హత్యలో ఊహించని ట్విస్ట్..

**- నేనే చంపానని వైష్ణవి సోదరుడు సంతోష్ వీడియో విడుదల**

**ముద్ర, నిజామాబాద్ :** నిజామాబాద్‌లో నడిరోడ్డుపై సంచలనం సృష్టించిన హరిబాబు హత్య కేసులో ఊహించని మలుపు చోటుచేసుకుంది. యూట్యూబర్ వైష్ణవి భర్త హరిబాబును తానే హత్య చేసినట్లుగా ఆమె సోదరుడు సంతోష్ స్వయంగా వీడియో విడుదల చేయడం కలకలం రేపింది.

**సంతోష్ వీడియో విడుదల...**

హత్యకు గురైన హరిబాబు ఉదంతంలో వైష్ణవి సోదరుడు సంతోష్ సోషల్ మీడియాలో తాజాగా ఓ వీడియోను విడుదల చేశాడు. తన చెల్లిని గర్భవతి అని కూడా చూడకుండా అన్యాయంగా పొట్టనబెట్టుకున్నవాడిని తానే అంతం చేసినట్లుగా ఆ వీడియోలో సంతోష్ బహిరంగంగా ఒప్పుకున్నాడు. ఏ ఆడబిడ్డకు కూడా తన చెల్లికి జరిగినటువంటి అన్యాయం పునరావృతం కాకూడదని ఈ సందర్భంగా ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. తన చెల్లి హత్యకు ప్రతీకారంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా స్పష్టం చేసిన సంతోష్, చెల్లి మరణానికి ఇలా న్యాయం చేసుకున్నానని పేర్కొన్నాడు. ఈ ఘటనకు సంబంధించి తాను నేరుగా వెళ్లి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోతున్నానని ఆ వీడియోలో సంతోష్ స్పష్టం చేశాడు. ఈ పరిణామంతో నిజామాబాద్ సిటీ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అయితే, యూట్యూబర్ వైష్ణవి 2025, సెప్టెంబర్ 17న హరిబాబు చేతిలో హత్యకు గురికాగా.. సంవత్సరం తిరిగేసరికి మళ్లీ సరిగ్గా ఇదే రోజున హరిబాబు, ఆమె సోదరుడు సంతోష్ చేతిలో రక్తపు మడుగులో పడి ప్రాణాలు కోల్పోవడం సంచలనం సృష్టిస్తోంది.

## కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం: ముగ్గురి మృతి

**ముద్ర, కరీంనగర్:** కరీంనగర్–వరంగల్ జాతీయ రహదారిపై తాడికల్ వద్ద ఘోర ప్రమాదం జరిగింది. శంకరపట్నం మండలం తాడికల్ వద్ద ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులు నిజామాబాద్ వాసులు కాగా, గాయపడిన వారు ట్రాన్స్‌కో ఉద్యోగులుగా గుర్తించారు.

# బీఆర్ఎస్ తో బీజేపీ చీకటి ఒప్పందం

**కాళేశ్వరం పై సిబిఐ విచారణ జాప్యానికి సెట్టింగే కారణమా**
**బీఆర్ఎస్ నేతల భూదాహాన్ని సీఎం రేవంత్ రెడ్డి బయటపెడితే బండి సంజయ్ ఎందుకు వక్రీకరిస్తుండు**
**కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల అవకతవకలపై బండి సంజయ్ ఏనాడు మాట్లాడలేదు**
**కరీంనగర్ అభివృద్ధి నిధులన్నీ బీజేపీ తీసుకొచ్చినట్టు రాష్ట్ర ప్రభుత్వం పాత్ర లేనట్టు బీజేపీ నాయకులు ప్రవర్తిస్తున్నారు**
**కొబ్బరికాయలు కొట్టుడు కాదు కేంద్రం నుండి ప్రత్యేక నిధులు తెండి**
**గణేష్ నిమజ్జనానికి నీటి విడుదలతో పాటు అన్ని ఏర్పాట్లు జరుగుతుంటే బీజేపీ బీఆర్ఎస్ నీటి విడుదలపై వివాదం చేయాలని చూస్తుంది**
**సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**

**ముద్ర, కరీంనగర్ :** బీఆర్ఎస్ నేతల మరియు కేసీఆర్ కుటుంబ భూదాహాన్ని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి బయటపెడుతే కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ దాన్ని వక్రీకరించి మాట్లాడడమేంటని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై అసెంబ్లీలో తీర్మానం చేసి సీబీఐ విచారణకు పంపిస్తే సంవత్సరమైనా విచారణ ఎందుకు ముందుకు జరుగుతలేదు బిఆర్ఎస్ తో సెట్టింగ్ వల్లేనా ముందు దీనికి సమాధానం చెప్పాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.స్మార్ట్ సిటీ పనుల అవకతవకలపై ఆనాడు కాంగ్రెస్ పార్టీగా మేము ఎంత మొత్తుకున్నా ఎంపీగా ఒక్కనాడన్న బండి సంజయ్ స్పందించలేదు ఆనాటి నుండి బీఆర్ఎస్ తో ఉన్న సెట్టింగ్ వల్లనే కదా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.

కరీంనగర్ అభివృద్ధికి నిధులు మొత్తం మేమే తీసుకొస్తున్నామని బీజేపీ నేతలు కొబ్బరికాయలు కొట్టి ప్రచారం చేసుకుంటున్నారని



రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇతర అభివృద్ధి పనుల విషయంలో మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక దృష్టి సారించారని మున్సిపల్ జనరల్ ఫండ్ తో పాటు అన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చినట్టు బీజేపీ నాయకులు భ్రమలు కల్పిస్తున్నారని నరేందర్ రెడ్డి ఆరోపించారు. గణేష్ నిమజ్జన ఏర్పాట్ల విషయంలో నిమజ్జనానికి నీటి విడుదల విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో మాట్లాడారని నీళ్లు వదలేరేమో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు వివాదం చేయాలని చూడడం విడ్డూరంగా ఉందని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ విలేకరుల సమా వేశంలో కార్పొరేటర్లు పర్వతం మల్లేశం,జగన్ రెడ్డి, నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కల్వల రాంచంద్రం,దన్న సింగ్, మహాలక్ష్మి,ఆస్తపురం తిరుమల,రాజ్ కుమార్,మాసుం ఖాన్, అంజయ్య, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం

**ముద్ర, కరీంనగర్** : విశ్వకర్మ భగవానుడి ఆరాధనతో కరీంనగర్‌లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ కులబంధువులు, నాయకులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.విశ్వబ్రాహ్మణ పురోహితులు శ్రీ కొత్తపెల్లి బ్రహ్మచారి ఆధ్వర్యంలో యజ్ఞం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు చేసి, యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు సృష్టికర్తగా పూజలందుకుంటున్నారని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో విశ్వబ్రాహ్మణుల పాత్ర విశిష్టమైనదని అన్నారు. వడ్రంగం, కమ్మరం, కంచరం, శిల్పం, స్వర్ణకార వృత్తుల ద్వారా తరతరాలుగా సమాజానికి సేవలందిస్తున్న విశ్వబ్రాహ్మణుల వృత్తి నైపుణ్యాలను కొనియాడారు. ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.కార్యక్రమంలో డీఆర్వో స్వామి, డీడీ బీసీడబ్ల్యూ అనిల్ ప్రకాష్ డీడబ్ల్యూఓ సరస్వతి, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది,



విశ్వబ్రాహ్మణ నాయకులు శ్రీరామోజు రవీంద్ర చారి, చెల్లోజు రాజు, శ్రీమంతుల సదాశివం, తిప్పారపు శ్రీనివాస్, గాలిపెల్లి శంకరయ్య, నాంపల్లి శ్రీనివాస్, మియాపురం రవీంద్ర చారి, కాయితోజు బ్రహ్మచారి, కట్ట జగన్, శ్రీధర్ రాజు, శ్రీరామోజు భగవాన్, గోగులకొండ శ్రీనివాస్, తోమిటి సదానందం, కదార్ల శివప్రసాద్, కట్ట జగన్, కనపర్తి దివాకర్, కదార్ల చంద్రశేఖర్, సామనపల్లి లక్ష్మీ శంకరాచారి, గోగులకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి బ్యాంక్ సేవలు ఎంతో దోహదపడతాయి..

*** సుందరగిరిలో ఇండియన్ బ్యాంక్ ప్రారంభోత్సవం...**
*** ప్రారంభోత్సవానికి హాజరైన డిఆర్డిఓ పిడి మచ్చ గీత**
*** ఖాతాదారులకు వేగవంతమైన,నాణ్యమైన, సేవలు అందించడమే ఇండియన్ బ్యాంకు యొక్క ప్రధాన లక్ష్యమన్న బ్యాంక్ జోనల్ మేనేజర్ సుధాకర్ రావు**

**ముద్ర, చిగురుమామిడి:** మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకు సేవలు ఎంతో దోహదపడతాయని,బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకొని హార్థిక అభివృద్ధి చెందాలని కరీంనగర్ డిఆర్డిఓ పిడి మచ్చ గీత పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో అత్యాధునిక సదుపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ బ్యాంక్ ను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కరీంనగర్ డిఆర్డిఓ పిడి మచ్చ గీత మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి



సాధించడంలో బ్యాంకుల పాత్ర కీలకమన్నారు.గ్రామీణ ప్రాంత మహిళలు ఇండియన్ బ్యాంక్ అందిస్తున్న వివిధ రకాల రుణ సదుపాయాలను,ఆర్థిక సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని వారు పిలుపునిచ్చారు.సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలో అత్యాధునిక వసతులతో బ్యాంక్ ఏర్పాటు కావడం వల్ల స్థానిక ప్రజల ఇబ్బందులు తొలగిపోతాయని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ సుధాకరా రావు మాట్లాడుతూ ఖాతాదారులకు వేగవంతమైన,నాణ్యమైన, నమ్మకమైన సేవలు అందించడమే ఇండియన్ బ్యాంకు యొక్క ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్, బ్యాంకు మేనేజర్ బాబు,ఐకెపి ఏపీఎం రజిత,సర్పంచులు ఆకవరం భవాని శివప్రసాద్,అలవాల శంకర్,గుళ్ళ రజిత రాజు, ఉపసర్పంచ్ లు మెడబోయిన రాజు,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీసర్పంచ్ శ్రీమూర్తి రమేష్, బ్యాంక్ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శుక్రవారం 18.09.2026
www.mudranews.in | @mudranews



## ప్రాసెస్డ్ ఫుడ్‌ను తగ్గించండి

అత్యధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలను తరచుగా తీసుకోకుండా, తాజా మరియు సహజమైన ఆహారాలకు ప్రాధాన్యం ఇవ్వడం మంచిది.




# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు, తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళాలు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ శుభసందర్భంగా, రాచరిక వ్యవస్థ నుండి ప్రజాపాలన వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు, స్వాతంత్ర్య సమర యోధులందరికీ జోహార్లు అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఈ ప్రజా పోరాటంలో కీలక పాత్ర పోషించింది రావి




నారాయణరెడ్డి, భీంరెడ్డి నర్సింహారెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం తదితరులు ప్రజా ఉద్యమానికి విశేష సేవలు అందించారని చెప్పారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో పరిపాలనను ప్రజలకు చేరువగా తీసుకెళ్ళి, అభివృద్ధి ఫలాలను ప్రజలం దరికి అందేటట్లు చేయడానికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, ఇతర జిల్లా అధికారులకు, అనధికారులు, పాత్రికేయులు, బ్యాంకర్లకు, శాంతి భద్రతలు పరిరక్షిస్తున్న పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం విద్యార్థులు కనబర్చిన నాట్య నృత్యాలు ఎంతగానో ఆకర్షించాయి. పోటీ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన 28 మంది విద్యార్థులను ఘనంగా సన్మానించారు. జిల్లా వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన 8 మందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఇంచార్జీ కలెక్టర్ భాస్కర్ రావు, ఎస్పీ అక్షాంష్ యాదవ్, అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, డి.ఆర్.ఓ జయమ్మ,జెడ్పీ సీఈఓ శోభారాణి, ఆర్డీఓ కృష్ణా రెడ్డి, జె. ఏ.సి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి,జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం



**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 17 :**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం భారతదేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య పాలనలోకి అడుగుపెట్టిందని, ఆనాటి యోధుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యతని తెలిపారు. ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుందని, సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.రైతు సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడిస్తూ, జిల్లాలో రైతు భరోసా కింద రూ. 427.96 కోట్లు, రుణమాఫీ ద్వారా 1.31 లక్షల మంది రైతులకు రూ. 912.61 కోట్ల లబ్ధి చేకూర్చామని వివరించారు. వ్యవసాయానికి శాశ్వత నీటిపారుదల సౌకర్యం కల్పించేందుకు సీతారామ ఎత్తిపోతల, మున్నేరు–పాలేరు లింక్ కాలువ, జవహర్, కొదుమూరు–వంధనం, మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను వేగవంతం చేశామని, ఖమ్మం నగరాన్ని వరదల నుంచి రక్షించేందుకు రూ. 525.36 కోట్లతో వరద రక్షణ గోడ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో మహిళలు ఉచిత ఆర్టీసీ ప్రయాణాల ద్వారా రూ. 343.44 కోట్లు ఆదా చేసుకున్నారని, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ కోసం ప్రభుత్వం రూ. 93.45 కోట్లు భరించిందని తెలిపారు. గృహజ్యోతి కింద 2.49 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, స్వయం సహాయక సంఘాలకు రూ. 394.80 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందించి మహిళలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. నిరుపేదల ఆహార భద్రత కోసం ప్రతి నెలా ఉచిత సన్నబియ్యం సరఫరా చేస్తుండగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం తొలి దశలో 16,597 ఇళ్లను మంజూరు చేసి లబ్ధిదారులకు రూ. 491.8 కోట్ల నిధులు అందించినట్లు వెల్లడించారు.విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ఉచిత అల్పాహార పథకం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, మధిర, ఖమ్మంలో ఐటీఐలు, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వైద్యరంగంలో రూ. 23.75 కోట్లతో ఖమ్మం జీజీహెచ్‌లో క్రిటికల్ కేర్ భవనాన్ని అందుబాటులోకి తెచ్చామని, వైరా, కూసుమంచి, తిరుమలాయపాలెంలో ఆసుపత్రుల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. 96 సంవత్సరాల తర్వాత తెలంగాణ సర్వే చట్టం ప్రకారం జిల్లాలోని పలు గ్రామాల్లో భూ రీ–సర్వే ప్రక్రియను విజయవంతంగా చేపడుతున్నామని, మౌలిక వసతులు, పరిశ్రమలు, క్రీడలు, పునరుత్పాదక ఇంధన రంగాల్లో ఖమ్మం జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.

# పేదల సంక్షేమమే లక్ష్యం



**మంత్రి పొంగులేటి**

**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 17 :** ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేద ప్రజల సంక్షేమమే ప్రధాన అజెండాగా పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు నివాస స్థలాల పట్టాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. 173 మందికి రూ. 50.86 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులతో పాటు మల్లెపల్లిలో 16 మందికి ఇళ్లు, మునిగేపల్లిలో 12 మందికి నివాస స్థలాల పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదవాడి భద్రత, భరోసాయే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. గతంలో సగం నిర్మించి వదిలేసిన ఇళ్లను పూర్తి చేసేందుకు రూ. 1,100 కోట్లు వెచ్చించామని, వైఎస్సార్‌సీపీ హయాంలో సేకరించి ఆక్రమణలకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని కలెక్టర్లను ఆదేశించినట్లు చెప్పారు. పాలేరు నియోజకవర్గంలోని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. అంతకుముందు తిరుమలాయపాలెం మండలం మేడిదేపల్లి వద్ద రూ. 2.20 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సీపీ సునీల్ దత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**ముద్ర, మోత్కూర్:**తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని వివిధ శాఖల కార్యాలయాలలో అధికారులు మువ్వన్నెల జెండాను ఎగర వేశారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె మంత్రాల విమల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమ నరసయ్య,మోత్కూర్ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి జాతీయ జెండాను ఎగరవేశారు.ముందుగా తెలంగాణ తల్లి చిత్ర పటానికి మోత్కూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గుండగొని రామచంద్ర గౌడ్ పూలమాలలు వేశారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణా విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ సాయుధ పోరాటం లో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ డైరెక్టర్ రేగోటి ప్రణతి, గ్రంథాలయం ఇంచార్జి చిలక మర్రి బాబు చారి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 17 :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్ లో తెలంగాణ విలీనమైన సెప్టెంబర్ 17 చారిత్రాత్మక రోజని, అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ప్రజా సంక్షేమ పాలనందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అనంతరం తొలితరం తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగండ్ల దీపక్ చౌదరి, బాలసాని లక్ష్మీనారాయణ, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహ్మద్ ఖాదర్ బాబా, గజ్జెల్లి వెంకన్న, మద్దినేని బేబీ స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో....తెలంగాణ భవన్‌లో భారత



జాతీయ సమైక్యతా దినోత్సవం, గిరిజన ఆత్మగౌరవ దినోత్స వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ జాతీయ జెండాను, మండల అధ్యక్షుడు అజ్మీరా వీరు నాయక్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తాతా మధుసూదన్ మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు, తండాల పంచాయతీలుగా మార్పు, పోడు భూములకు పట్టాలు అందించి వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు రైతుబంధు ఎగ్గొట్టి మోసం చేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ ఖమర్, బొమ్మెర



రామ్మూర్తి, బెల్లం వేణుగోపాల్, భాషబోయిన వీరన్న, అంతోటి అచ్చయ్య, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.బీజేపీ ఆధ్వర్యంలో సెప్టెంబరు 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినమేనని, నిజాం నిరంకుశ పాలనపై విముక్తి సాధించిన చారిత్రక ఘట్టాన్ని 'విలీనం' పేరుతో చిన్నచూపు చూడడం సరికాదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయంలో అమరవీరులకు నివాళులర్పించి, బిజెవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంను కీర్తించడం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కపట



నాటకమని విమర్శించారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దృఢ సంకల్పంతో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' వల్లనే హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని గుర్తుచేశారు. అమరుల పోరాట పటిమను, రజాకార్ల అకృత్యాల చరిత్రను భావితరాలకు అందించేలా పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఇదే సందర్భంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్ర ప్రదీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నాయకులు మందడపు సుబ్బారావు, మేకల నాగేందర్, శ్యామ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## యూపీఐ లావాదేవీలపై పన్ను ఉపసంహరించాలి

**మాస్ లైన్ డిమాండ్**




**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 17 :** కేంద్ర ప్రభుత్వం యూపీఐ లావాదేవీలపై విధించిన మర్చంట్ డిస్కౌంట్ రేట్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. వైరా రోడ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు, అశోక్ మాట్లాడుతూ, యూపీఐ పన్ను పేరుతో కేంద్రం ప్రజలపై కొత్త భారాన్ని మోపుతోందని మండిపడ్డారు. వ్యాపారులపై వేసే పన్నుల భారం చివరికి సాధారణ వినియోగదారులపైనే పడుతుందని, ఈ నిర్ణయం వల్ల ప్రజలపై సుమారు రూ. 30 వేల కోట్ల అదనపు భారం పడే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు పెరుగుతున్న తరుణంలో డిజిటల్ చెల్లింపులపై పన్నులు విధించడం సరికాదని, తక్షణమే ఈ పన్నును ఎత్తివేసి డిజిటల్ లావాదేవీలను సులభతరం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నగర సహాయ కార్యదర్శి ఇమ్మడి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు రాయల రవికుమార్, జిల్లా నాయకులు ఆజాద్, కె. శ్రీను, లెనిన్, కొమురయ్య, వెంకన్న, ధరణి, కృష్ణ, చందు, వెంకటేష్, కోటేశ్వరరావు, శారద, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఐ సి బీమా చెక్కు అందజేత

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** మండలంలోని కూనూరు గ్రామానికి చెందిన శ్రీరామ్ నాగేశ్వర్ గుండెపోటుతో మరణించగా అతని పైనున్న ఎల్ఐసి పాలసీ పై 1,80,000 రూపాయల చెక్కును ఆయన భార్య శ్రీరామ్ ఉమకు భువనగిరి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ బలరాం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ అబ్బగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కుటుంబ యజమాని మరణించినప్పుడు అతని కుటుంబానికి జీవిత బీమా ఎంతో అండగా ఉంటుందని తెలిపారు భారతదేశంలో ఎన్ని సంస్థలు ఉన్నా నెంబర్ వన్ సేవలు అందించినటువంటి ఏకైక సంస్థ ఎల్ఐసి సంస్థ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సుధాకర్, నాగేశ్వర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లో తృతీయ స్థానం

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** ఇండియన్ అథ్లెటిక్స్ ఆధ్వర్యంలో పుదుచ్చేరి రాష్ట్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఈనెల 16 నుంచి 18 వరకు ప్రారంభమైన సౌత్ జోన్ జాతీయసాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో గురువారం రెండవ రోజు పోటీల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం హనుమాన్ ట్రైనింగ్ కి చెందిన తోటకూరి శివాని 18 సంవత్సరాల లోపు బాలికల 1000 మీటర్ల విభాగంలో తృతీయ స్థానం సాధించింది. తృతీయ స్థానం సాధించిన తోటకూరి శివానిని తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు స్టాన్లీ జోన్స్, ప్రధాన కార్యదర్శి కే సారంగపాణి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా యువజన క్రీడల అధికారి కే ధనంజయులు అభినందించారని అథ్లెటిక్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి, అథ్లెటిక్స్ కోచ్ కోనేటి గోపాల్ తెలిపారు.




## గ్రామీణ నిరుద్యోగానికి పరిశ్రమలు–యువత అనుసంధానమే పరిష్కారం

**19న కోదాడలో మెగా జాబ్‌మేళా.. 3,500 మందికి పైగా ఉద్యోగావకాశాలు**

**ముద్ర, కోదాడ, సెప్టెంబర్ 15:** గ్రామీణ ప్రాంతాల విద్యావంతులైన నిరుద్యోగ యువతకు ప్రముఖ పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 19న కోదాడలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.జాబ్‌మేళాకు సుమారు 300 కంపెనీలను ఆహ్వానించామని, 3,500 మందికి పైగా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఒక్కొక్కరికి ఐదు సంస్థల్లో ఇంటర్వ్యూ అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఎంపికైన వారికి సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే ఆఫర్ లెటర్లు అందజేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై ఆఫర్ లెటర్లు అందజేస్తారని తెలిపారు.కోదాడ జాబ్‌మేళా ఏర్పాట్లపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. గ్రామీణ యువతలో ప్రతిభ ఉన్నప్పటికీ ప్రముఖ సంస్థలను నేరుగా సంప్రదించే అవకాశాలు పరిమితంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్‌కు పదేపదే వెళ్లడం, ఇంటర్వ్యూలకు హాజరు కావడం గ్రామీణ యువతకు ఆర్థికంగా భారంగా మారుతోందన్నారు. "గ్రామీణ యువత ప్రముఖ కంపెనీల వద్దకు చేరుకోలేకపోతే.. ఆ కంపెనీలనే యువత ముంగిటకు తీసుకురావాలి. అదే కోదాడ మెగా జాబ్‌మేళా ఉద్దేశం" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.అపోలో గ్రూప్, జీఎంఆర్, రాంకీ, మహీంద్రా అండ్ మహీంద్రాతో పాటు సిమెంట్, తయారీ, సేవలు, ఐటీ, ఫార్మా, నిర్మాణ, వ్యాపార రంగాలకు చెందిన సంస్థలను జాబ్‌మేళాలో భాగస్వామ్యం చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌తో పాటు వివిధ పారిశ్రామిక ప్రాంతాలు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పరిశ్రమలను కూడా ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.ఇప్పటికే సుమారు లక్షన్నర మంది ఉద్యోగార్థులకు బల్క్ సందేశాలు పంపినట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థులు క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు వివరాల ఆధారంగా విద్యార్హతలు, నైపుణ్యాలు, అనుభవం ప్రకారం అభ్యర్థులను కంపెనీల అవసరాలకు అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు.జాబ్‌మేళాకు పెద్ద సంఖ్యలో యువత వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్, పార్కింగ్, రవాణా, వసతి, భోజన ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం, పరిశ్రమల శాఖ, సింగరేణి సంస్థ సమన్వయంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ యువతను విద్యాసంస్థలు, పరిశ్రమలతో అనుసంధానించే శాశ్వత నమూనాగా అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. సమావేశంలో కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

**.ముద్ర, మోత్కూర్:** మండల కేంద్రానికి చెందిన మల్లేపాక వెంకటయ్య కు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరి అయిన రూ. 57వేల చెక్కును ను స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్ గురువారం మల్లెపాక వెంకటయ్య కు అందచేశారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, జిల్లా నాయకులు లక్ష్మి నర్సింహా రెడ్డి, గడ్డం సోమ నర్సయ్య, చేతరసి అంజయ్య, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్ ,కందుకూరి మురళి, గంట వెంకట్ రెడ్డి, ఉయ్యాలా అంజయ్య, బందెల రవి, అలకుంట్ల రాజు పాల్గొన్నారు.



సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
శుక్రవారం 18.09.2026
www.mudranews.in | @mudranews



**ప్రతి ముద్దను నిదానంగా నమలండి**



ఆహారాన్ని తొందరగా మింగకుండా, మెత్తగా మారి సులభంగా మింగగలిగే వరకు బాగా నమలడం జీర్ణక్రియకు సహాయపడుతుంది.

# స్వేచ్ఛ, సామాజిక న్యాయం ప్రభుత్వ లక్ష్యం

**కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డా. వివేక్**

**ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం**







**ముద్ర ప్రతినిధి, మెదక్:** ప్రజా పాలనలో పారదర్శక పాలన, అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కార్మిక, గనుల, భూగర్భ శాఖ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి డా. జి.వివేక్ వెంకటస్వామి అన్నారు. నిజాం పాలన నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థకు పరివర్తన చెందిన చారిత్రక రోజు అన్నారు. గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని ఐడిఓసిలో ముఖ్య అతిధిగా జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్, కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్, ఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ వివిధ శాఖల ద్వారా జరుగుతున్న కార్యక్రమాలు వివరించారు. ప్రజా పాలనలో పారదర్శక పాలన, అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. మెదక్ మున్సిపల్ ఛైర్పర్సన్ రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్, గంగాధర్, కౌన్సిలర్ లలిత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. రోహిత్**









**ముద్ర ప్రతినిధి, మెదక్:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తా, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వద్ద ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల సహకారంతో ముందుకు సాగుతానని రోహిత్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ ఛైర్పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, టౌన్ అధ్యక్షులు గంగాధర్, చంద్రపాల్, అశోక్, రాము, కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్పీ శ్రీనివాసరావు...తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, జాతీయ జెండాను ఆవిష్కరించారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలని, ఫిర్యాదులను సత్వరం స్వీకరించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. డీఎస్పీలు ప్రసన్న కుమార్, సుభాష్ చంద్రబోస్, సీఐలు సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

**బీజేపీ జిల్లా కార్యాలయంలో.**

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఈర్ల రంజిత్ రెడ్డి, సంఘసాని సురేష్, చిన్న రమేష్ గౌడ్, రాగి రాములు, గడ్డం కాశీనాథ్, కల్కినాగరాజు, సత్యనారాయణ, నాయిని ప్రసాద్, జనగామ మల్లారెడ్డి, కౌన్సిలర్లు అఖిల భరత్, సర్పంచులు బెండవీన, నవీన్ గౌడ్, వడ్ల జనార్దన్, రాజు, మల్లిక, రాణి తదితరులు పాల్గొన్నారు.బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో...భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ దేశ సమైక్యతను మరింత బలోపేతం చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం ప్రాంగణంలో వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం.లావణ్య రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కౌన్సిలర్ జుబేర్ అహ్మద్, నాయకులు అంకం చంద్రకళ, మెంగాని విజయలక్ష్మి భీమరి కిషోర్, మాయ మల్లేశం, అంజగౌడ్, సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ భగవానుడి సేవలు స్ఫూర్తిదాయకం

**రాష్ట్ర శాసన పరిషత్ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** శిల్పకళ, నిర్మాణ రంగం, చేతివృత్తులు, సాంకేతిక నైపుణ్యాలకు విశ్వకర్మ భగవానుడి సేవలు స్ఫూర్తిదాయకమని తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.గురువావారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఇంచార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు, ఎస్పీ అక్షాంష్ యాదవ్,రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి , గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ తో కలసి తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాష్ట్ర విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు.కుల సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని, భగవాన్ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి సుబ్బారెడ్డి, విశ్వబ్రాహ్మణ కుల నాయకులు, సంఘ నాయకులు, ప్రజా ప్రతి నిధులు,జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల త్యాగ ఫలితమే తెలంగాణ విలీనం



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 17 :** కమ్యూనిస్టుల వీరోచిత త్యాగాల ఫలితంగానే తెలంగాణ ప్రాంతం భారత దేశంలో విలీనమైందని, ఈ చారిత్రక సత్యాన్ని వక్రీకరించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు విమర్శించారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. అంతకుముందు పార్టీ కార్యాలయంపై జాతీయ, అరుణ పతాకాలను ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ, నైజాం నవాబుకు వ్యతిరేకంగా నాడు ఒక్క మాట కూడా మాట్లాడని వారు నేడు తెలంగాణ త్యాగాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా నిజాం పాలన సాగిస్తున్న సమయంలో కమ్యూనిస్టులు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని, నాలుగున్నర వేల మంది అమరుల రక్తతర్పణతో పాటు లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచి ప్రజల జీవన ప్రమాణాలను మార్చిన ఘనత కమ్యూనిస్టులకే దక్కుతుందన్నారు. 78 ఏళ్ల తర్వాత కూడా దేశంలో నాటి నిజాం కాలం నాటి నిర్బంధాలే పరోక్షంగా అమలవుతున్నాయని, నాడు భూమి కొందరి చేతుల్లో ఉంటే, నేడు సంపద కొందరి చేతుల్లోనే కేంద్రీకృతమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే వారిని జైళ్లలో బంధిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ యోధుల చరిత్రను నేటి తరానికి తెలియజేస్తూ భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, మహ్మద్ మౌలానా, యర్రా బాబు, సిద్దినేని కర్ణకుమార్ పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ, ఉపాధ్యాయుల బంధం విడదీయరానిది

**ముద్ర, మోత్కూర్:** ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థతో ఉపాధ్యాయుల సంబంధం విడదీయరానిదని అది రక్తసంబంధంతో కూడుకున్నదని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నర్సింహారెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకొని పాఠశాల గౌరవాన్ని ప్రతిష్టను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక తరగతులకు హాజరయ్యే పదవ తరగతి విద్యార్థుల కోసం రెడ్ క్రాస్ సంస్థ తరపున స్టడీ చైర్స్ అందించారు. ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సూరోజు భాస్కరాచారి, రెడ్ క్రాస్ సంస్థ జిల్లా డైరెక్టర్ ఎస్ ఎన్ చారి, ప్రతినిధులు చేతరాశి అంజయ్య విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి బుగ్గయ్య, తాలూకా కార్యదర్శి ఆకవరం వల్లభాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**ముద్ర, మోత్కూర్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మ దిన వేడుకలను స్థానిక బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంచారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం బిజెపి మున్సిపల్ అధ్యక్షులు చాడ మంజుల జాతీయ పతాకాన్ని ఎగుర వేసి సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్మరించుకుంటూ అమరవీరులకు జోహార్లు, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాం నిరంశకు పాలనలో ప్రజలపై పలు అకృత్యాలకు పాల్పడి ప్రజలను బానిసలుగా చేసుకొని చిత్ర హింసలు పెట్టిన నరరూప రాక్షస నిజం రాజును మెడలు వంచి సర్దార్ వల్లభాయ్ పటేల్ సమక్షంలో తన నిజాం సంస్థానాన్ని విలీనం చేయడం జరిగిందనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య సీనియర్ నాయకులు కొనతం నాగార్జున రెడ్డి ,జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్, ప్రధాన కార్యదర్శులు జనకల దశరథ, అన్నేపు సత్యనారాయణ, కార్యదర్శి తీగల శ్రీధర్ గౌడ్ ,బీసీ మోర్చా మండల అధ్యక్షులు దొంతర బాయిన సత్యనారాయణ, పట్టణ నాయకులు చేకూరి మల్లేశం, పురుగుల కృష్ణ, ముత్తినేని తిరుమలేష్, నిలిగొండ మత్స్యగిరి, ఒంగాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**ముద్ర, మోత్కూర్:** మోత్కూర్ మున్సిపల్ 9వ వారు కు చెందిన మాజీ వార్డు మెంబర్ గనగాని సువర్ణ శ్రీశైలం లచిన్న కుమారుడు గణగానీ రోహిత్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు కౌన్సిలర్ బి సు శ్రీకాంత్ సందర్శించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అకాలమరణానికి గురైన రోహిత్ కుమార్ కి ఐదు నెలల పసిపాప ఉండడం, అంత చిన్న వయసులోనే ఆ పాప తండ్రి ని కోల్పోవడం చూసి బంధువులు, మిత్రులు, స్థానికులందరూ ఆవేదనతో పసిపాప భవిష్యత్ గురించి ఆందోళన చెందడం అందరి మనసుల్ని కలిచివేసింది. రోహిత్ కుమార్ మరణం తల్లిదండ్రులకు, ఆ పసిపాపకు తీరని లోటనీ వారు పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

**ముద్ర, మోత్కూర్:** మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్ 8 వ వార్డు లో నిరుపేద ఎడ్ల శేఖర్ ఇటీవల అకస్మాత్తుగా ఫిట్స్ తో మరణించడంతో మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా మృతిని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించే మృతిని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 11 వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న, బొల్లేపల్లి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మ గౌరవంతో జీవించాలి

**ఎంపీ రఘునందన్ రావు**



**ముద్ర ప్రతినిధి, మెదక్:** దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలని ఎంపి రఘునందన్ రావు సూచించారు. గురువారం కలెక్టర్లోని సమావేశ మందిరంలో దివ్యాంగుల సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా వికలాంగులకు ఈ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. మోదీ గత 25 సంవత్సరాల పేద ప్రజలకు ప్రజా సేవ చేస్తున్నారని గుర్తు చేశారు. 6 నెలలుగా 461 మంది దివ్యాంగులను గుర్తించి 850 దివ్యంగా సహాయ పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. దివ్యాంగులు మొన్న జరిగిన గ్లాస్ కో క్రీడల్లో ప్రపంచంలో 4వ స్థానం సాధించి 39 పథకాలు ఇండియాకు తీసుకొచ్చారని, ఇన్ని పథకాలు ఏ క్రీడలకు కూడా ఇండియాకు రాలేదని, దివ్యాంగులు ఎవరికి తక్కువకాని, ఆత్మవిశ్వాసంతో జీవించాలని అన్నారు.దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా, స్వయం ఆధారితంగా జీవించేందుకు అవసరమైన సహాయాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా అడ్డంకులు లేని, సమగ్ర, సౌకర్యవంతమైన సమాజ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..సహాయ పరికరాల పంపిణీ ద్వారా దివ్యాంగుల చలనశీలత, వినికిడి సామర్థ్యం, దైనందిన కార్యకలాపాల్లో స్వయం ఆధారితత మెరుగుపడటంతో పాటు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించాలి



**కలెక్టర్ ప్రతిమా సింగ్**

**ముద్ర ప్రతినిధి, మెదక్:** రోడ్డు ప్రమాదాలను నివారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం రోడ్డు రవాణా, పోలీస్ ఇతర శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, రోడ్డుపై పెండింగ్ పనులు ఉంటే పూర్తి చేయాలని, ట్రాఫిక్ నియమాలు పాటించేలా ప్రజల్లో అవగాహన నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, బ్లాక్ స్పాట్లు గుర్తించాలని, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ... ట్రాఫిక్ నియమాలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని, వేగ నియంత్రణతో వాహనాలు నడపాలని సూచించారు. ఈ సమావేశంలో పోలీస్, ట్రాన్స్పోర్ట్, రోడ్డు రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వినాయకుని సేవలో..



ముద్ర ప్రతినిధి, మెదక్:మెదక్ పట్టణం పిట్లంబేస్ మురళి గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జాజిరుగుతున్నాయి. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కౌన్సిలర్ శివరామకృష్ణ వినాయకుడిని దర్శించుకున్నారు. వార్డు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్తీక్, నిఖిల్‌తో పాటు వినాయక మండప సభ్యులు, కొండ శ్రీనివాస్,, పురం వెంకట నారాయణ, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఉప్పల మల్సూర్ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు

**ముద్ర, సూర్యాపేట, సెప్టెంబర్ 17:** సూర్యాపేట నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే, ప్రజా ఉద్యమ నాయకుడు ఉప్పల మల్సూర్ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. గురువారం మోతె మండలం సిరికొండలోని మల్సూర్ కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్వయంగా కలిసి వారి పరిస్థితులను పరిశీలించారు.మల్సూర్ కుటుంబ పరిస్థితులపై వచ్చిన వార్తలను పరిశీలించిన కలెక్టర్.. కుటుంబం నివసిస్తున్న ఇంటిని, పరిసర పరిసితులను క్షేత్రసాయిలో పరిశీలించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మల్సూర్ కోడళ్లు పుష్పలత, యశోదలకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు మంజూరు చేస్తూ జారీ చేసిన ప్రొసీడింగ్స్ ప్రతులను కలెక్టర్ స్వయంగా అందజేశారు.కుటుంబ సభ్యుల ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన అనంతరం అర్హతల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం సిరికొండలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కేంద్రం మరమ్మతుల కోసం రూ.3 లక్షలు కేటాయించారు.ఈ కార్యక్రమంలో మోతె తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీవో సందీప్‌కుమార్, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్లా, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



**చివేంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు పక్కాగా అందాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. చివ్వెంల మండలం చివేంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్లిన కలెక్టర్, విద్యార్థులతో నేరుగా సంభాషించారు. పాఠ్యాంశాలపై వారిని పలు ప్రశ్నలు అడిగి, వారి సందేహాలను ఎంతో ఓపిగ్గా నివృత్తి చేశారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై రమేష్, విద్యా శ్రీ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

Printed, Published and owned by Aliminati Indra Reddy Printed at M/s. Kakatiya Printers, 2-24-96/6, Plot No. 26 & 27, L.N. Colony, New IDA, Uppal, Hyderabad500039, Medchal Malkajgiri Dist., Telangana and Published from H.No.7-32/B, Flat No. 202, Sri Sai Heights, Sri Sai Nagar, Street No. 8, Hasbiguda, Medchal Malkajgiri District, Hyderabad 500007, Editor: Y Narender Reddy, RNI. Reg.No.TELTEL/2013/50413. e mail: mudradaily@gmail.com, Cell 9949193555